teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

## బీసీ బిల్లుపై ఉభయ సభల్లో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం

### విపక్ష ఎంపీలు బిల్లుకు ఉభయ సభల్లో మద్దతు తెలపాలి
### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్, జులై 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణనపై మంగళవారం సెక్రెటేరియట్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సోషియో-ఎకనామిక్, ఎడ్యుకేషనల్, ఎంప్లాయ్‌మెంట్, పొలిటికల్ అండ్ క్యాస్ట్ సర్వేను దేశంలోనే చారిత్రాత్మకమైన చర్యగా అభివర్ణించారు. తెలంగాణలో నిర్వహించిన ఈ సర్వేను ఉదాహరణగా చూపిస్తూ రాహుల్ గాంధీ ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం కూడా దేశంలో జనాభా లెక్కలతోపాటు కులగణనకు ముందుకు వచ్చిందన్నారు.

ములుగు | సంపుటి : 04 | సంచిక : 48 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 23 జూలై 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## తెలంగాణలో నేడు విద్యాసంస్థల బంద్

### విద్యా రంగంలోని సమస్యల పరిష్కారానికి డిమాండ్
### బందుకు పిలుపునిచ్చిన వామపక్ష విద్యార్థి సంఘాలు



02

## హోంగార్డులకు జీతాలు చెల్లింపులో ప్రభుత్వం నిర్లక్ష్యం

జీతాల ఆలస్యం.. రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఫైర్
16,000 మందికి 22 రోజులుగా జీతాలు అందలేదని ఆరోపణ
అప్పులు చేసి బతకాల్సిన దుస్థితిలో హోంగార్డులు
ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదని విమర్శలు

02






# కల్తీ దందా!

### సూర్యాపేటలో భారీ కల్తీ మద్యం తయారీ కేంద్రం..!

- గత ఎనిమిది నెలలుగా కొనసాగుతున్న కోట్ల వ్యాపారం
- వెలుగులోకి తెచ్చిన ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలు
- రూ. 20 లక్షల విలువైన తయారీ సామాగ్రి స్వాధీనం
- ఎక్సైజ్ శాఖలో షాక్, మద్యం ప్రియుల్లో ఆందోళన
- దోషులపై కఠిన చర్యలు తీసుకుంటాం
- ఘటనపై స్పందించిన ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్
- ఎక్సైజ్ శాఖలో షాక్ - వ్యవస్థీకృత నేరంపై అనుమానాలు



తెలంగాణలో ఇటీవల వెలుగులోకి వచ్చిన కల్తీ మద్యం తయారీ కేసు, సమాజంలో ఒక తీవ్రమైన సమస్యను బయటపెట్టింది. అక్రమార్జన కోసం కొందరు వ్యక్తులు ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టడం అత్యంత ఆందోళన కలిగించే విషయంగా మారింది. ఇటువంటి నేరాలు కేవలం ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని దొంగలించడమే కాదు, అమాయకుల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నాయి. ఈ కేసులో ప్రధానంగా చర్చించాల్సిన అంశం, స్థానిక సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం. గత ఎనిమిది నెలలుగా ఒక రైస్ మిల్లులో భారీ స్థాయిలో కల్తీ మద్యం తయారీ జరుగుతున్నా, స్థానిక ఎక్సైజ్ అధికారులు, ఇతర అధికార యంత్రాంగం ఎందుకు గుర్తించలేకపోయారు? ఇది వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఈ ఘటనపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



## రచన సంపుటిని మంత్రి పొంగులేటికి అందజేసిన అందెశ్రీ

### శాలువాతో అందెశ్రీని సత్కరించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్, జులై 22 (తీన్మార్ న్యూస్): ప్రముఖ తెలుగు కవి అందెశ్రీ తాను రచించిన నిప్పులవాగు కవితా సంపుటిని మంగళవారం సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచారం, పౌరసరఫరాల సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శాలువాతో అందెశ్రీని సత్కరించారు. నిప్పులవాగు పుస్తకం అందెశ్రీ యొక్క సమకాలీన సామాజిక అంశాలపై రచించిన కవితల సంకలనం. ఇందులో తెలంగాణ ఉద్యమం, సామాజిక న్యాయం, మానవీయ విలువలు వంటి విషయాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అందెశ్రీ తన కవిత్వం ద్వారా సమాజంలోని ఆవేదనలను, ఆకాంక్షలను వ్యక్తీకరించినట్లు పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి ఈ సంకలనాన్ని ప్రశంసిస్తూ, తెలుగు సాహిత్యంలో అందెశ్రీ యొక్క కృషిని కొనియాడారు.

## రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డుల పంపిణి

వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి
రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



07



## టెట్ జూన్ సెషన్ ఫలితాలు విడుదల

అర్హత సాధించిన వారి శాతం 33.98%

.. వివరాలు 2లో



## బీసీ రిజర్వేషన్లపై జాతీయ పార్టీల మోసం

రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్ పెట్టి తిరిగి పంపడం లేదు
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు

.. వివరాలు 2లో

## హెచ్సీఏ కేసులో దుష్ప్రచారం చేయవద్దు

ఓటింగ్ విషయంలో ఐఏఎస్, ఐపీఎస్ లపై దుష్ప్రచారం ఆపాలి
కేసు సంబంధిత అప్‌డేట్‌లను సీఐడీ విడుదల చేస్తుంది
మీడియాకు క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ఏడిజిపీ సిన్హా విజ్ఞప్తి



హైదరాబాద్, జులై 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పోలీసు క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చారు సిన్హా మీడియాకు కీలక విజ్ఞప్తి చేసారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కేసులో దుష్ప్రచారం చేయవద్దని మీడియాకు విన్నవించారు. ఓటింగ్ విషయంలో ఐఏఎస్, ఐపీఎస్ లపై దుష్ప్రచారం చేయొద్దని, కేసు

మిగతా 2 లో



## రైతన్నలకు భారీ గుడ్ న్యూస్

ప్రధానమంత్రి కిసాన్ నిధుల విడుదల తేదీ దాదాపు ఖరారు
ఆగస్టు 2న అకౌంట్లో జమ కానున్నట్లు సమాచారం




## ఆర్డినెన్స్ పేరుతో కొత్త నాటకాలు

పాల్పడుతోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు
ప్రతి విషయంలోనూ కాంగ్రెస్ పార్టీది మోసపూరిత వైఖరే
బీసీ నాయకులతో కేటీఆర్ సమావేశం

హైదరాబాద్, జులై 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం నుంచి బీసీ డిక్లరేషన్ వరకూ ప్రతి విషయంలోనూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరిని అవలంబిస్తోందని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా మండిపడింది. బోనాల పండుగ సందర్భంగా మంగళవారం మాజీ మంత్రి తలసాని

మిగతా 2 లో



02

## తెలంగాణలో పాలిసెట్ చివరిదశ కౌన్సెలింగ్

జూలై 23న మొదలుకానున్న ప్రక్రియ

## పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి

మొదటి దశలో జీహెచ్ఎంసీ పరిధిలో
పేదలు ఉన్నచోటే జి౦3 పద్ధతిలో నిర్మాణం
కలెక్టర్లతో మంత్రి పొంగులేటి సమావేశం



తెలంగాణ బ్యూరో, జులై 22 (తీన్మార్ న్యూస్): గ్రామీణ ప్రాంతాల్లో మొదటి దశ ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ కొలిక్కి వచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి సారించినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పేద ప్రజల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసిస్తున్న చోటనే జి౦3

మిగతా 2 లో

## జేపీ నడ్డాను కలిసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి


రాష్ట్ర రాజకీయ, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై విస్తృత చర్చ
పార్టీ చైతన్యం పెంపుపై దృష్టిసారించాలని సూచనలు



# కల్తీ దందా







హైదరాబాద్, జూలై 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మద్యం ప్రియులను ఆందోళనకు గురిచేస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న కల్తీ మద్యం దందాపై ఎక్సైజ్ శాఖ కొరడా ఝుళిపించింది. సూర్యాపేట జిల్లా, మేళ్లచెరువు మండలంలో ఒక రైస్ మిల్లులో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న భారీ కల్తీ మద్యం తయారీ కేంద్రాన్ని ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలు వెలుగులోకి తెచ్చాయి. ఈ ఘటన ఎక్సైజ్ శాఖలోనూ, సామాన్య ప్రజలలోనూ షాక్ కలిగిస్తోంది. కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్న ఈ కల్తీ దందా, ఎంత మంది అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతోందో అనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**కల్తీ మద్యం ప్రధానాంశాలు:**

- సూర్యాపేటలో భారీ కల్తీ మద్యం తయారీ కేంద్రం గుర్తింపు
- గత ఎనిమిది నెలలుగా కొనసాగుతున్న అక్రమ వ్యాపారం
- రూ. 20 లక్షల విలువైన తయారీ సామాగ్రి స్వాధీనం
- ఎక్సైజ్ శాఖలో షాక్, మద్యం ప్రియులలో ఆందోళన
- దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ డైరెక్టర్ హామీ

**ఎక్సైజ్ శాఖలో షాక్ - వ్యవస్థీకృత నేరంపై అనుమానాలు**

సాధారణంగా చిన్నస్థాయిలో జరిగే కల్తీ ఘటనలు వేరు, కానీ ఒక రైస్ మిల్లులో పెద్దఎత్తున, నిరంతరాయంగా ఎనిమిది నెలల పాటు ఈ దందా జరగడం ఎక్సైజ్ శాఖను దిగ్భ్రాంతికి గురిచేసింది. దీని వెనుక పెద్ద ముఠాలు, లేదా స్థానిక అధికారిక వ్యవస్థలోని లోపాలు కారణమై ఉండవచ్చని ఉన్నతాధికారులు అనుమానిస్తున్నారు. ఎక్సైజ్ రెవెన్యూకు భారీ నష్టం కలిగించడంతో పాటు, బ్రాండెడ్ మద్యం పేరుతో కల్తీ సరుకును మార్కెట్‌లోకి పంపించడం చాలా ప్రమాదకరమని అధికారులు పేర్కొంటున్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షిస్తామని ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం స్పష్టం చేశారు.

**మద్యం ప్రియుల్లో ఆందోళన - ఆరోగ్యంపై భయం**

ఈ వార్త బయటపడిన తర్వాత, సాధారణంగా మద్యం సేవించే ప్రజలలో తీవ్రమైన ఆందోళన నెలకొంది. కల్తీ మద్యం వలన ప్రాణ నష్టం, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. తాము కొనే మద్యం నిజమైనదా? కల్తీదా? అని తెల్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఈ విషయంపై మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, కల్తీ మద్యం తయారీని సమూలంగా అరికట్టాలని మద్యం ప్రియులు డిమాండ్ చేస్తున్నారు.

**స్వాధీనం చేసుకున్న వస్తువులు - భారీ సామాగ్రి**

మేళ్లచెరువు మండలం, రామాపురంలోని రైస్ మిల్లులో దాడులు నిర్వహించినప్పుడు అధికారులు స్వాధీనం చేసుకున్న వస్తువులు ఈ దందా ఎంత పెద్దదని రుజువు చేస్తున్నాయి.

కల్తీ మద్యం: 38 కార్టన్ల వీస్కీ క్వార్టర్లు.

ప్యాకేజింగ్ మెటీరియల్: 11,800 ఖాళీ బాటిళ్లు, 42.8 కేజీల వీస్కీ బాటిళ్ల క్యాప్స్, 56.3 కేజీల ప్యాకేజింగ్ క్యాప్స్.

లేబుల్స్: 7,814 నకిలీ లేబుల్స్.

ఉపకరణాలు: 200 లీటర్ల సామర్థ్యం గల 6 స్టీల్ వెజిల్స్, ఒక వాహనం. ఈ మొత్తం సామాగ్రి విలువ సుమారు రూ.20 లక్షలు ఉంటుందని ఎక్సైజ్ డైరెక్టర్ తెలిపారు.

**ముమ్మందు చర్యలు - రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు**

ఈ ఘటన నేపథ్యంలో, ఎక్సైజ్ శాఖ మరింత అప్రమత్తమైంది. ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్, ఏసీ ఎన్ఫోర్స్‌మెంట్, డీటీఎఫ్ టీమ్‌లు అన్ని జిల్లాల్లోనూ తనిఖీలను ముమ్మరం చేస్తున్నట్లు డైరెక్టర్ షానవాజ్ ఖాసీం వెల్లడించారు. ఈజీ మనీ కోసం కొత్త కొత్త మార్గాల్లో అక్రమాలకు పాల్పడేవారిని ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కల్తీ కేసు మూలాలను చేదించి, దీని వెనుక ఉన్న వారిని బయటపెట్టడానికి ఉన్నతస్థాయి విచారణ కొనసాగుతోంది.

## తెలంగాణలో నేడు విద్యాసంస్థల బంద్

తెలంగాణ బ్యూరో, జూలై 22 (తీన్మార్ న్యూస్): నేడు (బుధవారం) తెలంగాణలో రేపు విద్యాసంస్థల బంద్, విద్యార్థి సంఘాల డిమాండ్లు ఇవే.. తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగానికి సంబంధించిన వివిధ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు జూలై 23న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ బంద్ కారణంగా రేపు విద్యాసంస్థలకు సెలవు ఉంటుంది.

**బంద్‌కు ప్రధాన కారణాలు**

తెలంగాణలోని విద్యారంగంలో చాలా కాలంగా పేరుకుపోయిన సమస్యలపై ప్రభుత్వం స్పందించడం లేదని పేర్కొంటూ, ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (AISF), స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (SFI), పీడీఎస్‌యూ, ఏఐవైఎఫ్ వంటి సంఘాలు ఈ బంద్‌కు పిలుపునిచ్చాయి.

**విద్యార్థి సంఘాల ప్రధాన డిమాండ్లు**

ఫీజుల నియంత్రణ చట్టం: ప్రైవేట్ విద్యాసంస్థలు విపరీతంగా వసూలు చేస్తున్న ఫీజులను అరికట్టడానికి ఒక చట్టాన్ని తీసుకురావాలి.

ప్రత్యేక మంత్రి: విద్యారంగం పనితీరును, సంస్కరణలను పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక మంత్రిని నియమించాలి.

ఖాళీల భర్తీ: ఉపాధ్యాయులు, మండల విద్యా అధికారులు (MEOలు), జిల్లా విద్యా అధికారులు (DEOలు) పోస్టులలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి.

మధ్యాహ్న భోజన పథకం: ప్రాథమిక విద్యతో పాటు జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి.

స్కాలర్‌షిప్‌ల విడుదల: విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

మౌలిక సదుపాయాల కల్పన: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి.

ఈ బంద్ కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చాలా ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలలు ఇప్పటికే సెలవు ప్రకటించాయి.

## హోంగార్డులకు జీతాలు చెల్లింపులో ప్రభుత్వం నిర్లక్ష్యం

హైదరాబాద్, జులై 22 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి సీఎం రేవంత్ రెడ్డి మీద ఫైర్ అయ్యారు. తెలంగాణలో 16,000 మందికి పైగా హోంగార్డులకు జీతాలు సకాలంలో చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. నెల మొదలై 22 రోజులు గడిచినా భద్రాది కొత్తగూడెం, మెదక్, మహబూబ్‌నగర్, వనపర్తి, జగిత్యాల, వరంగల్, రామగుండం, వికారాబాద్ జిల్లాల్లో పనిచేస్తున్న హోంగార్డులకు జీతాలు అందలేదని అన్నారు. దీంతో గత్యంతరం లేక ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈఎంఐలు చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారుల నుంచి ఒత్తిడి ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 20 నెలల నుంచి ప్రతి నెలా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని తీవ్ర ఆరోపణలు చేసారు. ముఖ్యమంత్రి వద్దనున్న హోం శాఖలోనే ఇలాంటి దుర్భర పరిస్థితులు ఉండటం సిగ్గుచేటని ఫైర్ అయ్యారు. పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా ఉద్యోగులకు వాతలు పెడుతూ, మాటల్లో ఫేకుడు, ఢిల్లీలో జోకుడు చేస్తున్నారని తీవ్రంగా విమర్శలు చేసారు. వెంటనే హోంగార్డులకు జీతాలు చెల్లించి, ప్రతి నెలా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీష్ రావు డిమాండ్ చేసారు.

## టెట్ జూన్ సెషన్ ఫలితాలు విడుదల

హైదరాబాద్, జులై 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ జూన్ సెషన్ ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం ఉదయం ఎడ్యుకేషన్ సెక్రటరీ యోగితా రాణా ఫలితాలను విడుదల చేశారు. మొత్తం అభ్యర్థుల్లో 33.98 శాతం అర్హత సాధించారు. జూన్ 18 నుంచి 30వ తేదీ మధ్య జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష ప్రాథమిక ఫలితాలు విడుదల జులై 5న విడుదలైన సంగతి తెలిసిందే. పేపర్ 1కు 63,261మంది, పేపర్-2కు 1,20,392మంది దరఖాస్తు చేసుకోగా రెండు పేపర్లకు దరఖాస్తు చేసినవారు 15వేల మంది దరఖాస్తులు చేసుకున్నారు. పేపర్ 1 పరీక్షకు 74.65% హాజరుకాగా, పేపర్ 2 (గణితం, సైన్స్) పరీక్షకు 73.48% మంది, పేపర్ 2 (సామాజిక అధ్యయనాలు) పరీక్షకు 76.73% మంది హాజరయ్యారు.

## హెచ్సీఏ కేసులో దుష్ప్రచారం చేయవద్దు

మొదటి పేజీ తరువాయి

సంబంధిత అప్‌డేట్‌లను సీఐడీ అధికారికంగా విడుదల చేస్తుందని వెల్లడించారు. ఈకేసులో అసత్య ప్రచారాలను చేయవద్దని ఓ ప్రకటన జారీ చేసారు. హెచ్సీఏ కేసులో అధ్యక్షుడు జగన్మోహన్ రావు, ట్రెజరర్ శ్రీనివాస్ రావు, సీఈఓ సునీల్, అధికారి రాజేందర్ యాదవ్, ఎమ్మెల్సీ కవితలపై ఆరోపణలు ఉన్నాయి. వీరంతా 23 ఇన్‌స్టిట్యూషనల్ ఓట్లను అక్రమంగా వేయించినట్లు సీఐడీ గుర్తించింది. అయితే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఓటింగ్‌లో పాల్గొన్నారన్న ఆరోపణలను సిన్హా తోసిపుచ్చారు.

## పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి

మొదటి పేజీ తరువాయి


పద్ధతిలో ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం సెక్రటేరియట్‌లో హౌసింగ్ అధికారులతోపాటు జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజ్‌గిరి మేడ్చల్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌లతో పట్టణాలలో ఇందిరమ్మ, 2 బీహెచ్‌కే ఇండ్లపై సుదీర్ఘంగా సమీక్షించారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడుతున్నారని, గత ప్రభుత్వంలో కేటాయించిన ఇళ్లలోకి వెళ్లడం లేదని, ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని త్వరలో మొదటిదశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభిస్తామని తెలిపారు. మురికివాడల్లో నివసిస్తున్న వారికి అక్కడే జి+3 పద్ధతిలో ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి వీలుగా స్థలాలను గుర్తించాలని సూచించారు. ప్రభుత్వ స్థలాలు, ప్రైవేటు వ్యక్తులకు చెంది పేదల అధీనంలో ఉన్న వాటితోపాటు కబ్జాకు గురైన ప్రాంతాలను కూడా గుర్తించాలన్నారు. అదేవిధంగా భూదాన్ భూములను పేదల ఇండ్ల కోసం వినియోగించే వెసులుబాటు ఉన్నందున అటువంటి భూములను గుర్తించి సాధ్యమైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని, దీనికోసం ప్రతి జిల్లా కలెక్టర్ తమ పరిధిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించుకోవాలని సూచించారు.

**మురికివాడల్లో 42,432 మంది.**

జీహెచ్ఎంసీ పరిధిలోని 166 మురికి వాడలల్లో సుమారు 42,432 మంది నివసిస్తున్నారని మంత్రి పొంగులేటి తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 106, సంగారెడ్డిలో 5, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 12, రంగారెడ్డిలో 26 మురికివాడలలో సర్వే నిర్వహించి 25,501 కచ్చా ఇండ్లలో పేదలు ఉంటున్నట్లు అధికారులు గుర్తించారని వెల్లడించారు. దీనిపై మరింత లోతైన పరిశీలన జరిపి ఎన్ని మురికివాడల్లో ఎంత భూమి అందుబాటులో ఉంది, జి+3 పద్ధతిలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించవచ్చు అనే అంశాలపై ఈ నెలాఖరులోగా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని సూచించారు. పట్టణ నియోజకవర్గాల్లో జనాభాను దృష్టిలో పెట్టుకొని అదనంగా ఇండ్లను మంజూరు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు.

**వృథాగా 30వేల 2 బీహెచ్‌కేలు**

సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరిల్లో కేటాయించిన 2 బీహెచ్‌కే ఇండ్లలోకి వెళ్లడానికి హైదరాబాద్‌లో నివసిస్తున్నవారెవరూ ఇష్టపడడం లేదని ఫలితంగా 30 వేల ఇండ్లు ఖాళీగా ఉన్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇండ్ల కేటాయింపు పొంది అక్కడ నివసించని వారందరికీ నోటీసులు జారీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న 2 బీహెచ్‌కేలను పూర్తిచేయాలని అలాగే వాటర్, కరెంట్, డ్రైనేజ్ వంటి కనీస వసతులను కల్పించి మిగిలిపోయిన 2 ఇండ్లను ఆగస్టు నెలాఖరులోగా కేటాయింపులు పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రటరీ వీపీ గౌతమ్, జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్‌వీ కర్ణన్, నాలుగు జిల్లాల కలెక్టర్లు, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ కాలనీస్ ఇన్‌స్పెక్షన్ యాప్‌ను మంత్రి పొంగులేటి ప్రారంభించారు.



## బీసీ రిజర్వేషన్ల పై జాతీయ పార్టీల మోసం

హైదరాబాద్, జులై 22 (తీన్మార్ న్యూస్): బీసీ రిజర్వేషన్ల పై రెండు జాతీయ పార్టీలు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. ఈ మేరకు ఆమె మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. తాజాగా బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ చేసిన వ్యాఖ్యలు, బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు మాట్లాతున్న అంశాలను చూసిన కూడా చాలా బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీ, కౌన్సిల్లో పాస్ చేసి పంపితే రాష్ట్రపతి వద్ద పెండింగ్ పెట్టి తిరిగి పంపడం లేదన్నారు. పాస్ చేయమని బిల్లుకు మతపరమైన రంగు పులిమే ప్రయత్నం బీజేపీ చేసిందని మండిపడ్డారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గుజరాత్‌లో ఎలాంటి రిజర్వేషన్లు ఇచ్చారో అందరికీ తెలుసన్నారు. తెలంగాణకు వచ్చేసరికి ఇక్కడ ఓట్లు రావని తెలిసే బీజేపీ ఇటువంటి ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. ఉత్తరాది రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు బీజేపీ అమలు చేస్తోందని, దక్షిణాది రాష్ట్రాలకు వచ్చేసరికి కోర్టులో ఉందని సాకులు చెప్తోందని ఫైర్ అయ్యారు. బీసీ బిడ్డలకు రిజర్వేషన్లకు దూరంగా ఉంచడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అదేవిధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఫ్లైట్ మోడ్ సీఎం అని హాట్ కామెంట్స్ చేశారు. మంగళవారం కూడా ఆయన ఢిల్లీకి పోతున్నారు ఇప్పటికే ఢిల్లీకి పోవడంలో హాఫ్ సెంచరీ కొట్టారిన తీవ్ర విమర్శలు చేశారు. ఇన్ని సార్లు ఢిల్లీకి పోయిన బీసీ రిజర్వేషన్లపై ప్రధాని మోడీపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేయలేదన్నారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి గట్టిగా మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామని అంటున్నారని సీఎం వ్యాఖ్యలను గుర్తుకు చేశారు. అయితే బీసీలు పార్టీల పరంగా రిజర్వేషన్లు కోరుకోవడం లేదన్నారు. అన్యాయం జరుగుతుందని వారికి తెలుసన్నారు. అందుకే చట్టబద్ధమైన, రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు కోరుకుంటున్నట్లు తెలిపారు. 2018 పంచాయతీ రాజ్ చట్టం సవరించి ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పారో తక్షణమే కోర్టులో పిటిషన్ వేసి అర్డినెన్స్ తీసుకురావాలని సూచించారు. బీసీ బిడ్డలకు న్యాయం చేయాలన్నారు. తప్పించుకొని తిరుగుదామని చూస్తే రిజర్వేషన్లు లేకుండా స్థానిక ఎన్నికలకు పోవాలని చూస్తే తెలంగాణ బీసీ బిడ్డలు మిమ్మల్ని వదిలిపెట్టరని హెచ్చరించారు.

## రైతన్నలకు భారీ గుడ్ న్యూస్

న్యూ ఢిల్లీ, జులై 22 (తీన్మార్ న్యూస్): రైతన్నలకు భారీ గుడ్ న్యూస్. ప్రధానమంత్రి కిసాన్ యోజన నిధుల విడుదల తేదీ దాదాపు ఖరారైంది. దేశంలోని రైతులకు అందించే పీఎం కిసాన్ యోజన 20వ విడత సహాయ నిధులు ఆగస్టు 2న అన్నదాతల అకౌంట్లో జమ కానున్నాయి. పీఎం నరేంద్ర మోడీ వారణాసి పర్యటన ఆగస్టు 2న ఉండగా ఆరోజు జరిగే బహిరంగ సభలో ఈ నిధులను విడుదల చేయనున్నట్టు జాతీయ మీడియా కథనాలు వెలువరించింది. కాగా గతంలో కూడా ప్రధాని వారణాసి పర్యటనలో ఉన్నపుడే 17వ విడత నిధులు విడుదల చేసారు. అయితే కేంద్రం ఇవ్వనున్న రూ.2 వేల సహాయంతోపాటు ఏపీ కూటమి ప్రభుత్వం అందజేయనున్న రూ.5 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు కూడా ఆరోజే ఏపీ రైతుల అకౌంట్లో జమ కానున్నట్టు సమాచారం.

## తెలంగాణలో పాలిసెట్ "చివరిదశ" కౌన్సెలింగ్

### జూలై 23న మ్నెదలుకానున్న ప్రక్రియ

తెలంగాణ బ్యూరో, జూలై 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పాలిసెట్ 2025 చివరిదశ కౌన్సెలింగ్ జూలై 23వ తేదీన మ్నెదలుకానుంది. టీజీ పాలిసెట్ 2025 అర్హత సాధించిన అభ్యర్థులు జూలై 23న %ట్ట్రిజూం:7/స్త్రజూశీశ్రీ.ఎఎవ్.అఱఎ.అఱ%/ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకోవచ్చు. స్లాట్ బుక్ చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జూలై 24న జరగనుంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ తర్వాత అభ్యర్థులు జూలై 24, 25 తేదీల్లో సీటు, కళాశాల కేటాయింపు కోసం వెబ్ ఆప్షన్లను ఉపయోగించుకోవచ్చు. జూలై 28న లేదా అంతకు ముందు తాత్కాలిక సీట్ల కేటాయింపు జరుగుతుంది. అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా తమ సీట్ల కేటాయింపును నిర్ధారించుకోవాలి. జూలై 28 లేదా 29న ఫీజు చెల్లించాలి. అభ్యర్థులు జూలై 28, 30 మధ్య కేటాయించిన కళాశాలలో రిపోర్ట్ చేయాలి. విద్యా సెషన్ జూలై 28న ప్రారంభమవుతుంది. ఓరియంటేషన్ సెషన్ జూలై 28 నుండి 30 వరకు షెడ్యూల్ చేస్తారు. క్లాస్‌వర్క్ జూలై 31న ప్రారంభమవుతుంది. చివరి దశ తర్వాత సెంట్రలైజ్డ్ ఇంటర్నల్ స్లైడింగ్ (ఒకే కళాశాలలో కోర్సు మార్పు) రౌండ్ కోసం వెబ్ ఆప్షన్లు ఆగస్టు 2, 3 తేదీలలో ఓపెన్ అవుతాయి. ఆగస్టు 5న లేదా అంతకు ముందు సీట్లు కేటాయిస్తారు. కొత్త సీట్ల కేటాయింపు పొందిన అభ్యర్థులు ఆగస్టు 6న అదే కళాశాలలోని కొత్త బ్రాంచ్‌లో రిపోర్ట్ చేయాలి. ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లకు స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను ఆగస్టు 5న వెబ్‌సైట్‌లో ఉంచుతారు. ఆగస్టు 11లోగా అడ్మిషన్లు పూర్తి చేయాలి. ఈ ఏడాది జరిగిన పాలిసెట్ పరీక్షకు మ్నెత్తం 1,06,716 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో మ్నెత్తం 80,949 మంతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కొత్తగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం, సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో రెండు ప్రభుత్వ కాలేజీలు అందుబాటులోకి వచ్చాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల సంఖ్య 59కి చేరింది. మ్నెత్తం సీట్లు 28,632.

## రాజకీయాలకు అతీతంగా "రేషన్" కార్డుల పంపిణి



హైదరాబాద్, జులై 22 (తీన్మార్ న్యూస్): నూతన రేషన్ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం నూతన రేషన్ కార్డుల ప్రక్రియ వెరిఫికేషన్, సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరితో కలసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రమంతటా రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈనెల 25 నుండి ఆగస్టు 10 వరకు నియోజకవర్గాల వారీగా నూతన రేషన్ కార్డుల అందజేత ప్రక్రియ ఉంటుందని మంత్రి వివరించారు. హైదరాబాద్ జిల్లాల్లో ఉన్న 15 నియోజకవర్గాలకు 15 మంది నోడల్ అధికారులను నియమించి నూతన రేషన్ కార్డులు వెరిఫికేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేశామని తెలిపారు. జిల్లాలో నూతన రేషన్ కార్డుల కొరకు 2,19,717 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 92,842 దరఖాస్తులను పరిశీలించడం జరిగిందని. ఇంకా 1,26,875 కార్డులు వెరిఫికేషన్ చేయవలసి ఉందని పేర్కొన్నారు. వెరిఫికేషన్ పూర్తయిన వాటిలో 43,115 రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీ నుండి 1100 మంది ఆర్పీలను వెరిఫికేషన్ ప్రక్రియకు వినియోగించుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులను మాత్రమే గుర్తించి కార్డులు అందించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. అనంతరం సీజనల్ వ్యాధులపై జిల్లా కలెక్టర్ హరిచందన దాసరితో కలిసి సమీక్ష నిర్వహించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. స్లమ్ ఏరియాలలో వైద్య శిభిరాలు చేపట్టాలని, ప్రాంతాల వారీగా ఏర్పాటుచేసిన బృందాలచే ఫాగింగ్ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటి, జిల్లా టీవీ నివారణ అధికారి డాక్టర్ చల్లా దేవి, డిప్యూటీ డిఎం హెచ్ ఓ లు, వివిధ విభాగాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.


## ఆర్డినెన్స్ పేరుతో కొత్త నాటకాలు

మొదటి పేజీ తరువాయి

శ్రీనివాస్ యాదవ్ ఇంట్లో అందుబాటులో బీసీ నాయకులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల చేస్తున్న ద్రోహపూరిత చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బీసీల హక్కులను కాలరాసే విధంగా రాజకీయ లబ్ధి కోసమే రిజర్వేషన్ల విషయాన్ని ఉపయోగించుకుంటోందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి మోసపూరిత వైఖరిని అవలంబిస్తోందని ఆరోపించారు. కులగణన సర్వే నుంచి ప్రస్తుతం తీసుకొస్తున్న ఆర్డినెన్స్ వరకు, ప్రతి దశలోనూ బీసీల సంఖ్యను తగ్గించి చూపడం, హామీలను అమలు చేయకపోవడం ద్వారా అన్ని స్థాయిల్లోనూ బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలైన లక్ష్యంగా ఉందని విమర్శించింది. అంతేకాదు, కాంగ్రెస్ ప్రభుత్వం తాము తీసుకొచ్చిన రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందదని తెలిసినా, కేవలం రాజకీయ లబ్ధి కోసం ఆర్డినెన్స్ పేరుతో కొత్త నాటకానికి పాల్పడుతోందని నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే లోపభూయిష్టంగా, దురుద్దేశపూర్వకంగా జరిగిందని మండిపడ్డారు. ఈ సర్వేను జాతీయ రోల్ మోడల్‌గా చిత్రీకరిస్తూ, జాతీయ వేదికలపై అబద్ధాలు ప్రచారం చేస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయకుండా బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తుందన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన పథకాలను నిలిపివేసిన కాంగ్రెస్, బడుగు బలహీన వర్గాల అభివృద్ధిపై నిర్లక్ష్యం చూపుతోందని విమర్శలు గుప్పించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ బీసీల సాధికారత కోసం బీఆర్ఎస్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం బీసీలను మోసం చేయడాన్ని సహించబోమని తెలిపారు. బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి స్థాయిలో పోరాటం కొనసాగుతుందన్నారు.

## జేపీ నడ్డాను కలిసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, జులై 22 (తీన్మార్ న్యూస్): భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపైనా, పార్టీ భవిష్యత్ కార్యాచరణపైనా విస్తృతంగా చర్చ జరిగినట్లు సమాచారం. అలాగే, తెలంగాణలో బీజేపీ ఆధిపత్యాన్ని పెంచే దిశగా అనుసరించాల్సిన మార్గాలు, వ్యూహాలపై జేపీ నడ్డా స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. గత రాజకీయ పరిస్థితులు, ప్రస్తుత రాజకీయం, ప్రజల సమస్యల పట్ల తన అవగాహనను పంచుకుంటూ, ప్రాతినిధ్యాన్ని బలోపేతం చేసేందుకు ఆయా నియోజకవర్గాల్లో పార్టీ చైతన్యం పెంపుపై దృష్టిసారించాలని సూచించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని, పార్టీ కార్యకర్తలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నిర్మాణంపై ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి నేత, కార్యకర్త లక్ష్యసాధన కోసం సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని నడ్డా పేర్కొన్నారు. నడ్డా సూచించిన వ్యూహాలు తెలంగాణ బీజేపీకి నూతన ఉత్సాహాన్ని నింపనున్నాయని, స్థానిక నాయకత్వం ఆ మార్గంలో ముందుకు సాగేందుకు సిద్ధమైందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవు

దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలి


ఆగస్టు 15 నాటికి వీలైనన్ని భూ సమస్యలుపరిష్కరించాలి

ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్య రాకూడదు

లబ్దిదారులకు దగ్గరలోని ఉచిత ఇసుక ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






హనుమకొండ జిల్లా, జులై 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నాడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో చీఫ్ సెక్రటరీ కార్యాలయం నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారనే సమాచారం ఉందని ఇది పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో 8.65లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్, అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా వీలైనన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాల్లోని అసైన్డ్‌ల్యాండ్, లబ్దిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్లకు సూచించారు. దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకోవడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించకూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈనెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జీపీవోలకు, జె ఎన్ టి యు ఆధ్వర్యంలో లైసెన్స్ డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను చేసుకొని పకడ్బందీగాపరీక్ష నిర్వహించాలన్నారు.

**ఇంటి నిర్మాణంలో పేదవాడికి ఏ సమస్య రాకూడదు**

పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమ్మెంట్, స్టీల్ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏ సమస్య రాకుండా చూడాలని అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని , ఇది సరైన విధంగా లబ్దిదారులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారులపై రవాణా భారం అధికంగా పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందేవిధంగా చూడాలన్నారు. బేస్‌మెంట్ నిర్మాణం కోసం అక్కడక్కడ అందుబాటులో ఉన్న మట్టిని తీసుకెళ్తున్న లబ్దిదారులపై పోలీసులు కేసులు నమోదుచేయడం సరైన చర్య కాదని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కలెక్టర్లు, సి. పి, ఎస్పీలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితాలతో సంబంధం లేకుండా నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నాకూడా ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని అయితే సాంకేతిక సమస్యలతో కొంతమంది లబ్దిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదని ఇటువంటి సమస్యలను ముందుగానే గుర్తించి లబ్దిదారునికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. 2 బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైనలబ్దిదారులకు కేటాయించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించు కోవాలని మంత్రులు స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం సరఫరా ముఖ్యమంత్రి ఆదేశాల కనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.

మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలి. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ చాహత్ బాచ్ పాయ్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, డీఎంహెచ్వో అప్పయ్య, డీఈఓ వాసంతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్ స్టేషన్లలో మహాలక్ష్మి సంబరాలు

నిర్వహినకు పటిష్ట ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, జూలై 22 (తీన్మార్ న్యూస్): మహాలక్ష్మి పథకంలో భాగంగా నేడు బుధవారం వరంగల్ జిల్లాలోని టీజీ ఆర్టీసీ బస్ స్టేషన్లలో సంబరాలు ఘనంగా నిర్వహించుటకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారం ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి సమర్థవంతంగా నిర్మించుటకు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారతంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 2023 డిసెంబర్ 9వ తేదీ నుండి జిల్లాలో ఆర్టీసీలో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం విజయవంతంగా అమలవుతుందన్నారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు వరంగల్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో నిర్వహించే సంబరాలకు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు ముఖ్య అతిదిగా, జిల్లాలోని ప్రజాప్రతినిధులు హాజరవుతారని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా నర్సంపేట ఆర్టీసీ బస్ స్టేషన్లో సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు మహాలక్ష్మితో మహిళా సాధికారతపై ఎస్ ఎన్ ఎం క్లబ్ లో వ్యాసరచన పోటీలు, స్వయం సహాయక మహిళలచే రంగోలి కాంపిటీషన్ నిర్వహించి గెలుపొందిన వారికి జ్ఞాపికలు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి, వరంగల్ వన్ డిపో మేనేజర్ అర్పిత సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, జులై 22 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత మూడు సంవత్సరాల్లో 4668 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ద్వారా 1472 మంది రైతులు లబ్ధి పొందరని, 2024-25 సంవత్సరంలో 780 ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ జరిగిందని, నిర్దేశిత లక్ష్యం మేరకు వెయ్యి ఎకరాలకు సాగు పెంచాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతిపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కనబర్చే రైతుల నుంచి త్వరితగతిన మొక్కలకు, డ్రిప్‌కు డీడీలు కట్టించాలని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతుకు సబ్సిడీ అందేలా చూడాలని, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ ప్రణాళిక బద్దంగా జరగాలని, కొరత సంబంధించి ఎక్కడైనా చిన్న సమస్య వచ్చిన వెంటనే సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీహెచ్ఎస్ఓ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిసి ఓ నీరజ, డిఆర్డీఓ కౌసల్యాదేవి, వ్యవసాయ, ఉద్యనవనాల శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

## యూరియా సరిపడా ఉంది

రైతులు ఆందోళన చెంద వద్దు : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, జులై 22 (తీన్మార్ న్యూస్): జిల్లాలో సాగుచేస్తున్న పంటలకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. మంగళవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘ సొసైటీను కలెక్టర్ సత్య శారద తనిఖీ చేసి యూరియా నిల్వలు, అమ్మకాలు, ధరలు, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించారు.నల్లబెల్లి మండలంలో రైతులు యూరియా కొరకు ఇబ్బందులు పడుతున్నారని పత్రికల్లో వచ్చిన కథనాల మేరకు కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా లక్ష 71 వేల 595 ఎకరాల్లో రైతులు పత్తి, మొక్కజొన్న ఇతర పంటలు వేశారని తెలిపారు. ఎకరానికి ఒక బస్తా (45 కిలో గ్రాముల) యూరియా వేయాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారని కలెక్టర్ అన్నారు. జిల్లా రైతులకు కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచామన్నారు. రైతులు ముందస్తుగా యూరియా ను కొనుగోలు చేసి పంటపొలాల్లలో నిల్వ చేసుకుంటున్నారని, దానికోసం అందరు రైతులు ఒకేసారి రావడంతో కొంత ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. జిల్లా రైతులకు సరిపడా యూరియా ఆయా కేంద్రాలకు విడుతల వారీగా అందజేస్తున్నామని తెలిపారు. ప్రతీ నెల రైతులకు అవసరమున్నా యూరియా హకా, మార్క్ ఫేడ్ ద్వారా అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్ డీలర్ల వద్ద సైతం యూరియా ఉందని చెప్పారు. ఇప్పటి వరకు జిల్లాకు 16 వేల 865 మెట్రిక్ టన్నులు యూరియా రాగా, 11వేల 171 మెట్రిక్ టన్నులు రైతులకు అందిచామని పేర్కొన్నారు. అవసరాన్ని బట్టి యూరియా తెప్పిస్తామని అన్నారు. యూరియా ను బ్లాక్ చేసినా, అధిక ధరలకు అమ్మినా చట్ట పరంగాకఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ వెంట డిఎఓ అనురాధ, డిసి ఓ నీరజ, ఆర్డీఓ ఉమారాణి ఏ వో రాజిత తదితరులు ఉన్నారు.



## రేషన్ కార్డులు పేద కుటుంబాలకు సంజీవని

పదేళ్ల నిరీక్షణకి ప్రజా ప్రభుత్వం చరమగీతం

నాడు.. నేడు రేషన్ కార్డులు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం

ఎమ్మెల్యేగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషం

రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే నాయిని




హనుమకొండ జిల్లా, జులై 22 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుడిగా ఉన్నందుకు చాలా గర్వంగా ఉందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నూతనంగా 2469 మంది లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణితో కాలిస్ ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం అట్టడుగు వర్గాలకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతంలో ప్రవేశ పెట్టిన పథకాలు ఆరోగ్య శ్రీ,104,108,రేషన్ కార్డుల పంపిణీ,ఇందిరమ్మ ఇళ్లు వంటివి పేదలకు బాసటగా నిలిచాయని నేడు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల మంజూరు, రుణమాఫీ వంటి పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో రాని ఆలోచన విధానం ఈ రోజు సన్నబియ్యం పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం సరఫరా అవుతుందని చెప్పారు. ప్రభుత్వంపై ఉన్న భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నదని అన్నారు. ఆరు గ్యారెంటీలను దశల వారీగా అమలు చేస్తున్న కూడా ప్రతిపక్ష పార్టీ నేతలు అభివృద్ధి జరగటం లేదనడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. మీ హయాంలో పథకం అమలు జరగాలంటే కార్యకర్తలు, ఎమ్మెల్యే బంధువులకు తప్ప మరొకరికి ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజలు నమ్మకంతో మాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి చేస్తున్నామని రానున్న రోజుల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం,క్రీడా పాఠశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని అన్నారు. చిత్తశుద్ధితో పని చేయాలని నిత్యం ప్రజల తరఫున పోరాటం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సహాయ సహకారాలు ఉంటే మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు.పుట్టిన రోజు అయినప్పటికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రద్దు చేయడం సభబు కాదని కార్యక్రమాన్ని సాగించామని తెలిపారు. ఈ కార్యక్రమాంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## నేడు జనగామ ఆర్టీసీ బస్ స్టేషన్ లో సంబురాలు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, జూలై 22 (తీన్మార్ న్యూస్): మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లాకి సంబందించి ఇప్పటి వరకు ఆర్టీసీ లో 2.26 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ ప్రయాణం వలన 108.97 కోట్ల ఆదాయం ఆర్టీసీ కి సమాకూరిందని ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 2023 డిసెంబర్ 9వ తేదీ నుండి విజయవంతంగా అమలవుతోందని ఈ సందర్బంగా గుర్తు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో సంబరాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో, హాస్టల్ లలో అధికారుల తనిఖీలు

శానిటేషన్, మధ్యాహ్నం భోజన తయారీ పరిశీలన



జనగామ జిల్లా, జూలై 22 (తీన్మార్ న్యూస్): ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య తోపాటు మెనూ ప్రకారం పోషకాలు కలిగిన ఆహారం అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ప్రతి మంగళవారం మండల అధికారులు వారి పరిధిలో గల పాఠశాలలను, హాస్టల్ లను,అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఉన్న అన్ని మండల తాసిల్దార్లు, ఎంపీడీవోలు వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను, సంక్షేమ హాస్టల్ లను,అంగన్వాడీ కేంద్రాలను, కేజీవీబీ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా పాఠశాలలో భోదన తీరును శానిటేషన్ ను, మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం తయారవుతుందా లేదా అని మండల అధికారులు పరిశీలించారు. అలాగే వంటకి వాడుతున్న సామాగ్రి ని కూడా చూసి నాణ్యమైన సరుకులు, పరిశుభ్రమైన నీరు, తాజా కూరగాయలను మాత్రమే వంటకి ఉపయోగించాలని సూచించారు. వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ప్రతీ పాఠశాల వద్ద పక్కాగా శానిటేషన్ ప్రక్రియ జరగాలన్నారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని సూచించారు.

# రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట

## రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

ములుగు జిల్లా, జూలై 22 (తీన్మార్ న్యూస్): రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం మంగపేట మండల కేంద్రంలో రైతు సేవ సహకార సంఘం లిమిటెడ్, 1000 మెట్రిక్ టన్ను నూతన గోదాం భవనంను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు మంగపేట మండలంలో కొత్త కొత్త వ్యవసాయ పరికరాలతో వ్యవసాయ రంగంలో అత్యధిక దిగుమతిని సాధిస్తున్నారని మన ములుగు నియోజకవర్గంలో ములుగు మండలం పెద్ద మండలంగా ఉండే అది మల్లంపల్లి మండలం ఏర్పడ్డాగా చిన్నగా అయిపోయిందని దాని తర్వాత మంగపేట మండలం పెద్దదని ఇక్కడ ఎక్కువ శాతం రైతులు వ్యవసాయం మిర్చి, వరి పంటలు అత్యధిక దిగుమతి ఉంటుందని అన్నారు. రైతులకు చేతికొచ్చిన పంటను నిల్వ ఉంచుకొనుటకు రైతు వ్యవసాయ నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారం అందించడానికి డిసిసి చైర్మన్, మార్కెట్ చైర్మన్, వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం



రాజుపేట గ్రామంలో ఎఫ్ఎస్‌సిఎస్ షాపింగ్ కాంప్లెక్స్ ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ సర్దార్ సింగ్, ఏపి ఓ వసంత రావు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య సంస్థల బంద్‌కు డివైఎఫ్ఐ మద్దతు

హనుమకొండ, జూలై 22 (తీన్మార్ న్యూస్): విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం జూలై 23న, వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్ కు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) మద్దతు ప్రకటిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి డి.తిరుపతి తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలలో ఫీజులు నియంత్రించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, ఇష్టానుసారంగా ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులు వసూలు చేస్తున్న కనీసం స్పందించలేని స్థితిలో ప్రభుత్వము అధికారులు ఉన్నారని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈఓ పోస్టుల భర్తీ విషయంలో నిర్లక్ష్యం వహించడం వల్లే ప్రభుత్వ విద్య వ్యవస్థ కుంటుపడుతుందని, ప్రైవేటు విద్యాసంస్థలను కట్టడి చేయడంలో విద్యాశాఖ అధికారులు ప్రేక్షక పాత్రను వహిస్తున్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల రూపాయల పిజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థుల ఫీజులు విడుదల చేయడం లేదని, ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామంటూనే, విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలను విపరీతంగా పెంచి భారం మోపిందని, ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించలేని పాలనగా మారిందని విమర్శించారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి జరుగుతున్న రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్ కి డివైఎఫ్ఐ మద్దతు ఇస్తున్నట్లు తిరుపతి తెలిపారు.



# నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన

## కల్పించడానికి కలెక్టర్ ఆదేశాలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూలై 22 (తీన్మార్ న్యూస్): పంటలకు నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం నానో యూరియా వినియోగం, ఎరువులు సక్రమ సరఫరాపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార సంఘాల సీఈఓలు, ఇన్పుట్ డీలర్లు తో ఐడిఓసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

రైతుల భద్రత, శాస్త్రీయ పద్ధతుల్లో సాగుకు ప్రోత్సాహం కల్పించే క్రమంలో నానో యూరియా వినియోగం పై విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులతో పాటు సహకార సంఘాల సీఈఓలను ఆదేశించారు. నానో యూరియా వాడకం వల్ల మొక్కల పెరుగుదల బాగా ఉంటుందని, కావాల్సిన పోషకాలు అందడంతో పాటు శక్తి పర్యావరణహితమైనదని తెలిపారు. రైతులు దానివల్ల వ్యయాన్ని తగ్గించుకొని అధిక దిగుబడి సాధించగలరని వివరించారు. ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు, ఉద్యాన, సహకార సంఘాల సీఈవోలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఫీల్డ్ డెమో, గ్రామ సభల ద్వారా నానో యూరియా ప్రయోజనాలు రైతులకు తెలియజేయాలని సూచించారు. పురాతన విధానాలను మరిచి శాస్త్రీయ పద్ధతులను అవలంబించడమే రైతులకు మేలు చేస్తుందని, అందుకే ప్రతి రైతుకు ఈ సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డీలర్లు ప్రతి రోజు ఎరువులు నిల్వలు స్టాకు బోర్డులో వ్రాయాలని తెలిపారు.యూరియా వ్యవసాయానికి కాకుండా ఇతర పనులకు మళ్లిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. రైతులను. ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎరువులకు ఎలాంటి కొరత లేదని సమృద్ధిగా నిల్వలు ఉన్నాయని రైతులు అపోహపడొద్దని తెలిపారు. యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు వినియోగించినా, కృత్రిమ కొరత సృష్టించినా, నిల్వలలో తేడా వచ్చినా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులపై రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 8977741771 లేదా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము నంబర్ 7893098307 నంబరు కు కాల్ చేసి రైతులు సమాచారం ఇవ్వాలని సూచించారు. రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖల అధికారులతో జిల్లా, మండల స్థాయిలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ టీములు నిరంతరం ఎరువులు, విత్తన దుకాణాలు తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో 371 ప్రయివేటు డీలర్ దుకాణాలు, 10 సహకార సంఘాల ఎరువుల దుకాణాలు ఉన్నాయని సహకార, వ్యవసాయ అధికారులు తనిఖీలు చేస్తూ ప్రతి రోజు స్టాకు నిల్వలు ఈ పాస్ లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 3120 ఎకరాల్లో వరి, 90 వేలకుపైగా ఎకరాల్లో పత్తి సాగు జరిగిందని, ఆయా పంటలకు ఆగస్టు మాసం వరకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎరుల దుకాణం యజమానులు దుకాణం ముందు తప్పనిసరిగా ఎరువుల నిల్వలపై బోర్డులను ఏర్పాటు చేయాలని ,అందరికీ తెలిసే విధంగా ఎరువుల వివరాలు ప్రదర్శించాలని, ఏరోజుకారోజు ఎరువుల స్టాక్ వివరాలను అబోర్డుపై నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా ఎరువుల విషయంలో అక్రమాలకు పాటుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏఎస్పీ నవీన్ కుమార్, వ్యవసాయ అధికారి బాబు, సహకార అధికారి వాలియా నాయక్, మహదేవ పూర్ వ్యవసాయ శాఖ ఏడి శ్రీవ్యాల్, కోరమండల్ జిఎం సర్జన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# పీహెచ్సీని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 22 (తీన్మార్ న్యూస్): టేకులపల్లి మండలంలోని సులనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, ఔషధాల లభ్యత, పరిశు భ్రత, సిబ్బంది హాజరు, రోగుల రిజిస్టర్లు, డాక్టర్ల హాజరు పత్రాలు, ల్యాబ్ మరియు ఔషధ నిల్వల రికార్డులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉ ండేలా చూడాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానిక కావలసిన పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ముత్యాలంపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, శుభ్రత, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్ వారి పాఠ్య పుస్తకాలు, నోట్‌బుకులు పరిశీలించి, వారికి తెలుగు భాషలో రాయడం, చదవడం ఎంతవరకు వచ్చునో ప్రత్యక్షంగా పరీక్షించారు. విద్యార్థుల చేతిరాతను పరిశీలిస్తూ వారితో ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు, భవిష్యత్తులో ఏం అవ్వాలనుకుంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ, విద్యార్థుల్లో అభ్యాసంపై ఆసక్తి పెంచేలా బోధన సాగాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరికీ చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు కలిగేలా వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తరగతుల్లో విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచే విధంగా తరచూ అధ్యయనం కొనసాగించాలని అన్నారు. అదే విధంగా పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, తాగునీటి సదుపాయం, విద్యుత్, మరుగుదొడ్ల వంటి మౌలిక వసతులను ఎప్పటికప్పుడు నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులు అధికంగా ఉండటం పాఠశాల తరగతులు సరిపోవడంలేదని పరిశీలించిన కలెక్టర్ అదనపు తరగతి గదుల నిర్మాణానికి తగిన ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్



ములుగు జిల్లా, జూలై 22 (తీన్మార్ న్యూస్): జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, పిడుగుపాటుకు గురికాకుండా అప్రమత్తతతో ఉండి తగు చర్యలు చేపట్టాలని, టోల్ ఫ్రీ నెంబర్ కి సలహాలు, సూచనలు, సందేహాల నివృత్తి కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కాల్ చేయాలనీ మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఒక ప్రకటన లో తెలిపారు. కారుమబ్బులు కమ్ముకుని.. భారీ శబ్దాలతో ఉరుములు.. కళ్లు మిరుమిట్లు గొలిపే మెరుపులు వస్తున్నాయంటే పిడుగులు పడతాయని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ పిడుగుపాటుకు ఎన్నో పశువులు, ఎంతో మంది మనుషులు మరణిస్తున్నారని, ముఖ్యంగా వ్యవసాయ క్షేత్రాల్లో, చెట్లకింద ఉన్నవారే ఈ పిడుగుపాటుకు గురవుతున్నారని, అసలు ఈ పిడుగుపాటు నుంచి రక్షించుకోవడం ఎలా? ఎక్కడ ఉంటే పిడుగు మనమీద పడకుండా ఉంటుంది? పిడుగు పడకుండా ఉండాలంటే ముందుగా పిడుగు పడే అవకాశం ఉన్నప్పుడు బయట తిరగక పోవడం మంచిదని, ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బయటకు వెళ్లక పోవడమే ఉత్తమమని తెలిపారు. పిడుగుల బారి నుంచి రక్షణ కోసం కొన్ని జాగ్రత్తలు:

**బయట ఉండకూడదు:**

ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదు.

లోహపు వస్తువులను చేతిలో పట్టుకోవడం మంచిది కాదు.

చెట్ల కింద, విద్యుత్ స్తంభాల దగ్గర ఉండకూడదు:

పిడుగులు చెట్లపై లేదా విద్యుత్ స్తంభాల దగ్గర పడే అవకాశం ఉంది, కాబట్టి వాటికి దూరంగా ఉ ండాలి.

**నీటిలో ఉండకూడదు:**

ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు నదుల్లో, వాగుల్లో, చెరువుల్లో స్నానం చేయడం మంచిది కాదు.

భూమి మీద అరికాళ్లు పూర్తిగా పెట్టకుండా వేళ్ల మీద కూర్చోవాలి:

పిడుగు పడినప్పుడు విద్యుత్ ప్రభావం తక్కువగా పడే అవకాశం ఉంటుంది.

**ముడుచుకుని కూర్చోవాలి:**

మోకాళ్లపై చేతులు, తలపెట్టి దగ్గరగా ముడుచుకుని కూర్చోవడం వల్ల పిడుగు పడినప్పుడు వెలువడే విద్యుత్ ప్రభావం తక్కువగా ఉంటుంది.

ల్యాండ్ ఫోన్ మాట్లాడకూడదు. సెల్ ఫోన్ వినియోగించవచ్చు (అది కూడ ఇంట్లో ఉన్నపుడు మాత్రమే). స్విచ్ బోర్డ్ నుండి అన్ని కనెక్షన్లు తీసివేయాలి. షవర్ క్రింద స్నానం, చేతులు, గిన్నెలు కడగడం వంటివి చేయకూడదు.ఇంటి తలుపులు, కిటికీల వద్ద నిలబడకుడదు. మూసి ఉంచాలి. ఈ సందర్భంగా ఎక్కువగా ఈ పిడుగుపాటుకు వ్యవసాయ పనులు చేసే రైతులు, ఆరు బయట పనిచేసే భవన కార్మికులు , నీటి గొట్టాలు బిగించే వారు , విద్యుత్ టవర్ల వద్ద పనిచేసే వారు, వాహనదారులు, పాదచారులు పిడుగుపాటుకు ఎక్కువగా గురవుతున్నారని పైన తెలిపిన కొన్ని జాగ్రత్తలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలను కోరారు.

# డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ పథకంను సద్వినియోగం చేసుకోవాలి

### యువత ఉపాధి పొందాలి

### తెలంగాణ గేట్వే ఆఫ్ శిక్షణ ఉపాధి, ద్వారా ఉపాధి అవకాశలు పొందాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా, జూలై 22 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు, జిల్లా కలెక్టర్, మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో (డిఐపిసి) జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ, సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ - ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (24) మందికి రూపాయలు 82. 40 లక్షలు, షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 02 మందికి రూపాయలు 7.28 లక్షలు, మొత్తం 89.67- లక్షల రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (26) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడి రాయితీ మంజూరు చేయడం జరిగింది. తెలంగాణ ఐ పాస్ ద్వారా (12) యూనిట్లుకి, 24.29. కోట్ల పెట్టుబడితో అనుమతులు పొందాయి, రైస్ మిల్స్ కేసముద్రం, గూడూరు, నెల్లికుదురు,



మహబూబాబాద్ మరిపెడ, తొర్రూరు మండలాల్లో స్థాపించుటకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. పరిశ్రమల శాఖ ద్వారా రాష్ట్రంలోని యువతకు ప్రైవేట్ ఇండస్ట్రీస్లలో ఉపాధి కల్పించుటకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ను ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం అమలు కోసం జిల్లా స్థాయి కమిటీని నియమించడం జరిగిందన్నారు. ఈ కమిటీ ద్వారా డిట్ ఆన్లైన్ ప్లాట్ఫారం గురించి యువతలో అవగాహన కల్పించి, ఉద్యోగ అవకాశాల కోసం పోర్టల్ లో నమోదు చేయించాలని,యువత ఈ పథకం ద్వారా ఉపాధి అవకాశాలు పొంది ఆర్థిక అభివృద్ధి పొందాలని ఆయన సూచించారు. తెలంగాణ గేట్ వే ఆఫ్ అడాప్ట్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ పథకంలో నూతనంగా ప్రవేశ పెట్టడం జరిగిందని అందుకు కావలసిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు. అనంతరం ఆయన డిట్ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ పథకం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీఆర్డీఆర్ మధుసూదన రాజు, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఎస్ శ్రీమన్నారాయణ రెడ్డి ట్రైబల్ వెల్ఫేర్, దేశీరామ్, ఎస్సి,ఈడి శ్రీనివాస్ రావు, ఆర్టీవో జైపాల్ రెడ్డి,లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి,ఎంప్లాయిమెంట్ అధికారి రజిత, పట్టణ ప్రణాళిక అధికారి సాయిరాం, ఫ్యాక్టరీస్ వెంకటరమణ, సుభాష్ , సాయిరామ్, మహేష్, ఐటిఐ ప్రిన్సిపల్, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి

**ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరేలా కలెక్టర్లు కృషి చేయాలి**

**పథకాల ఫలితాలు అందేలా క్షేత్రస్థాయి చర్యలు**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు మంత్రుల ఆదేశం**





**హైదరాబాద్,జులై 22 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి తదితరులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని,క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ- సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ పక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు- చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హు÷నై ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమ్గో÷నై దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్. శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**చేసిన పనులపై ఎప్పటికప్పుడు వివరించాలి**

**పెద్ద ఎత్తున కార్యక్రమాలపై వివరించేలా ప్రచారం**

**సమాచారశాఖ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష**

**హైదరాబాద్,జులై 22 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఏడాదిన్నర కాలంలో ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అయితే ఎన్ని మంచి పనులు చేసినప్పటికీ చేసిన మంచి పనులను సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నామని అభిప్రాయపడ్డారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గోబెల్స్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, ప్రతిపక్షంలో కూడా అదే ఒరవడిని÷ూ గంతలు కడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐ అండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి. మల్సూర్‌తో కలిసి మంగళవారం జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాదిన్నరలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతోచేసినప్పటికీ ఆశించిన రీతిలో ప్రజలకు వివరించలేకపోతున్నామని అన్నారు. ఇచ్చిన హామీలనే గాక ఇతర అంశాలలో ప్రజోపయోగపనులు చేపట్టామని , 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి దేశంలోనే ఇంత భారీ నియామకాలు చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణను అగ్రపథంలో నిలిపామన్నారు. ఇవేగాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదలకు సన్నబియ్యం, మహిళలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతుభరోసా పెంపు, రుణమాఫీ, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, డైట్ ఛార్జీలు 40 శాతం పెంపు,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల పంపిణీ ఇలా రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో చేశామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయలేనిది ఏడాదిన్నరలో చేసి చూపించాం. పది సంవత్సరాలలో పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఆలోచన కూడా చేయలేదు. ఉన్న రేషన్ కార్డులలో పేర్లు కూడా నమోదు చేయలేదు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల్లో పేరునమోదు కోసం ఎదురు చూస్తున్న 15 లక్షల మంది పేదల పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేశాం. కొత్తగా 7 లక్షల రేషన్ కార్డులిచ్చాం. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం. ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్నాకూడా పేదల సంక్షేమం విషయంలో ఈ ప్రభుత్వం రాజీ పడడం లేదన్నారు. ఈ ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసంబంధాల శాఖ అధికారులదేనని ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ జగన్ డిప్యూటీ డైరెక్టర్ మధు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో బిసి కులగణన

**9వ షెడ్యూల్‌లో చేర్చాల్సింది కేంద్రమే: ఆది శ్రీనివాస్**

**హైదరాబాద్,జులై 22 :** బిసిలకు 42శాతం రిజర్వేషన్ల కోసం పకడ్బందీగా కులగణన చేశామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. బిసి రిజర్వేషన్లపై తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నాం అని అన్నారు. ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ..9వ షెడ్యూల్ లో చేర్చాల్సింది కేంద్ర ప్రభుత్వమే అని మైనార్టీ రిజర్వేషన్లు సాకుగా చూపి బిసిలకు బిజెపి అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. బిసి రిజర్వేషన్లపై సిఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధిని ప్రశ్నించే హక్కు బిజెపికి లేదని విమర్శించారు. బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకి అని ఆది శ్రీనివాస్ దుయ్యబట్టారు.

# తెలంగాణలో మూడ్రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్,జులై 22 :** ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాష్ట్రంలో పలు జిల్లాలకు ఇవాళ రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- వాతావరణ శాఖ సంచాలకురాలు డాక్టర్ నాగరత్న తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- తెలిపారు. ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్నారు. వీటికి ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు- చెప్పారు.

# బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్, బీజేపీల మోకాలడ్డు

**రిజర్వేషన్లపై ప్రధానిపై ఒత్తిడి చేయలేదు**

**బీజేపీ స్టేట్ చీఫ్ వ్యాఖ్యలు బాధాకరం**

**బిల్లుకు మతపరమైన రంగు పులిమే ప్రయత్నం**

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత హాట్ కామెంట్స్**

**రెండు జాతీయ పార్టీలు మోసం చేశాయి**



**హైదరాబాద్,జులై 22 :** బీసీల రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీ రెండు జాతీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. మంగళవారం కవిత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభ, మండలిలో ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం పంపిందని.. కానీ రిజర్వేషన్‌లకు మతం రంగు పులిమి రాష్ట్రపతి వద్దకు కేంద్ర ప్రభుత్వం పంపలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు . తెలంగాణలో బీజేపీకి ఓట్లు- రావని తెలిసే, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు రిజర్వేషన్ల బిల్లు తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చలేమని మాట్లాడారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలు చేస్తూ, దక్షిణాది రాష్ట్రాల్లో న్యాయపరమైన సమస్యలు అంటూ దాటవేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికి 50 సార్లకు పైగా ఢిల్లీ వెళ్లారని.. కానీ రిజర్వేషన్లపై ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఒత్తిడి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి, 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కెవిట్ పిటీ-షన్ వేసి, రిజర్వేషన్లపై ఆర్డినెన్ తీసుకొచ్చి, చట్టబద్ధత కల్పించాలని ఎమ్మెల్సీ కవిత కోరారు.

# బీజేపీది బీసీ వ్యతిరేక వైఖరి

**అందుకే రిజర్వేషన్లను వ్యతిరేకిస్తోంది**

**బిసిల కోసం అవసరమైతే ఎంపిలు రాజీనామా చేయాలి**

**మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్,జులై 22 :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అసాధ్యం అనడం బీజేపీ అసలు స్వరూపాన్ని బయటపెడుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బిజెపి మాట్లాడుతున్న తీరు దాని బిసి వత్యిరేకతను బయటపెట్టిందన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గతంలో పక్క రాష్ట్రం తమిళనాడులో ఇదే విధమైన రిజర్వేషన్లు అమలు అయ్యాయి. సుప్రీంకోర్టు ఇందిరా సహనీ కేసులో స్పష్టంగా చెప్పింది రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ప్రమాణితమైన సమాచారం, ఎంపెరికల్ డేటా ఉంటే వారు రిజర్వేషన్ నిర్ణయం తీసుకోవచ్చని అన్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం సర్వే చేసింది, కేబినెట్ ఆమోదం తీసుకుంది, శాసనసభ ఆమోదం పొందింది. గవర్నర్ ఆమోదంతో అది ఇప్పుడు ఢిల్లీలో ఉంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు రిజర్వేషన్ల కోసం రాజీనామా చేయాలి. నిజంగా బీసీల పక్షాన నిలబడాలని ఉంటే, రిజర్వేషన్లు అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చూపాలి. లేకపోతే బీసీల పట్ల కుట్ర చేస్తూ ఉంటారని భావించాలని మంత్రి ఘాటుగా వ్యాఖ్యానించారు. అనాడు మండల కమిషన్‌ను వ్యతిరేకించింది బీజేపీయే. ఇప్పుడు మళ్లీ బీసీల రిజర్వేషన్లపై వక్రబుద్ధిని చూపిస్తోంది. తెలంగాణలోని అన్ని బీసీ సంఘాలు ఈ కుట్రను గమనించి రిజర్వేషన్ హక్కులను కాపాడేందుకు ముందుకు రావాలని పొన్నం పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుంది. మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీల పక్షాన నిలుస్తున్నారు. మా పీసీసీ అధ్యక్షుడు కూడా బీసీ వర్గానికే చెందినవారు. మా వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. అదే సమయంలో, బీజేపీపై విరుచుకుపడుతూ, మీరు ముఖ్యమంత్రి బీసీ అని, సిఎల్పీ నాయకుడు బీసీ అని మభ్యపెడతారు. కానీ పార్టీ అధ్యక్ష పదవిని బీసీ వర్గానికి ఇవ్వని మీరు, మళ్లీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారు. ఇది మీ అసలు స్వరూపం అని మంత్రి ఆరోపించారు.

# విషాదం నింపిన బోనాల పండగ

**ఫుడ్ పాయిజన్‌తో ఒకరు మృతి**

**హైదరాబాద్,జులై 22 :** హైదరాబాద్ లో బోనాల పండుగ విషాదం నింపింది. ఒకే కుటుంబానికి చెందిన 8 మందికి ఫుడ్ పాయిజన్ అయ్యింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా మిగతా ఏడుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. హైదరాబాద్ ఎల్బీ నగర్ లో ఈ విషాద ఘటన జరిగింది. హైదరాబాద్ వ్యాప్తంగా బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఎల్బీ నగర్ లోని చింతల కుంటలోని ఓ ఫ్యామిలీ బోనాల పండుగ సందర్భంగా తెచ్చుకున్న చికెన్ , బోటి కూరను తెల్లవారు జామున తిన్నారు. దీంతో ఒకే కుటుంబంలోని 8 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో ఆర్టీసీ కండక్టర్ మృతి చెందాడు. మిగతా ఏడుగురు కుటుంబ సభ్యులు చింతల కుంటలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధిత కుటుంబం తిన్న ఆహారం శాంపిల్స్ ల్యాబ్ కు పంపించారు.

# ధన్‌ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

## జగ్‌దీప్ ఆయురారోగ్యాలతో ఉండాలని మోదీ ఆకాంక్ష

**న్యూఢిల్లీ :** ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా సమర్పించగా.. మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దానికి ఆమోదం తెలిపారు. ఈ సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయం హోంమంత్రిత్వ శాఖకు తెలియజేసింది. అలాగే దీనికి సంబంధించి త్వరలో నోటిఫికేషన్ జారీ కానుంది. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ రాజీనామా చేస్తున్నాట్లుగా ప్రకటించారు. అయితే ఆయన రాజీనామాపై ఎలాంటి అనుమానాలు ప్రభుత్వం పక్షాన వ్యక్తం కాలేదు. సరికదా ఆయన ఆయురారోగ్యా లతో ఉండాలని కోరుకుంటున్నానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఉప రాష్ట్రపతి పదవితో సహా వివిధ హోదాల్లో ధన్‌ఖడ్ దేశానికి సేవలు అందించారని అన్నారు. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో పార్లమెంటు- వర్షాకాల సమావేశాల తొలిరోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖడ్.. రాత్రి కల్లా అనూహ్యం గా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు- అందులో పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ)కు అనుగుణంగా నేను ఉప రాష్ట్రపతి పదవికి



రాజీనామా చేస్తున్నా. బాధ్యతల నిర్వహణలో నాకు అండగా నిలిచిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు. పదవీకాలంలో మేం చాలా ప్రశాంతమైన, అద్భుతమైన వర్కింగ్ రిలేషన్‌ను కొనసాగించాం. ప్రధాన మంత్రి, మంత్రి మండలికీ హృదయపూర్వక కృతజ్ఞతలు అని ధన్యవాదాలు చెప్పారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు. దేశ 14వ ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన సోమవారం సాయంత్రం వరకూ ఆరోగ్యంగా కనిపించినప్పటికీ రాత్రికి అదే కారణంతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ధన్‌ఖడ్ రాజీనామా ఊహించని పరిణామమని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ఆరోగ్య అంశం కంటికి కనిపిస్తున్నా కనిపించనివి ఏవో దీనివెనక ఉండి ఉంటాయని అనుమానం వ్యక్తంచేసింది.

# మరో ఎయిరిండియా విమానానికి అగ్నిప్రమాదం

## ప్రయాణికులు, సిబ్బంది దిగాక మంటలు

## అప్రమత్తం కావడంతో తప్పిన ముప్పు



**న్యూఢిల్లీ :** ఎయిర్ ఇండియా ఫ్లయిట్.. ఈ మాట వింటే చాలు అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన గుర్తుకొస్తుంది. అంతే కాదు ఇటీ-వల వరసగా జరుగుతున్న విమాన ప్రమాదాలు సైతం భయాన్ని పుట్టిస్తున్నాయి. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఢిల్లీ ఎయిర్ పోర్టులో జరిగిన ఘటన అందర్నీ భయాందోళనలకు గురి చేసింది. పరుగులు పెట్టించింది. ఏఐ 317 నెంబర్ ఎయిర్ ఇండియా విమానం హాంగ్ కాంగ్ నుంచి ఢిల్లీకి వచ్చింది. సాయంత్రం 6 గంటల సమయంలో ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. విమానంలో ప్యాసింజర్లు కిందకు దిగారు. ఆ తర్వాత విమాన సిబ్బంది కూడా బయటకు వచ్చారు. ప్యాసింజర్లు, సిబ్బంది అలా విమానం ఖాళీ చేసి బయటకు వచ్చారో లేదో.. విమానంలో మంటలు చెలరేగాయి. విమానంలోని పవర్ బాక్సులు, పవర్ సప్లయ్ ఉండే భాగం నుంచి మంటలు వచ్చాయి. ఈ విషయాన్ని గుర్తించిన ఎయిర్ పోర్ట్ సెక్యూరిటీ, భద్రతా అధికారులు.. వెంటనే విమానంలోని మంటలను అదుపులోకి తెచ్చారు. మంటల కారణంగా విమానం కొంత భాగం డ్యామేజ్ అయ్యింది. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా స్పందించింది. ప్రయాణికులు, సిబ్బంది అంతాసురక్షితంగా ఉన్నారని తెలిపింది. విమానంలోని ఆక్సిలరీ పవర్ యూనిట్ లో మంటలు చెలరేగినట్లు గుర్తిచామంది. మంటలు చెలరేగడానికి కారణమేంటన్న దానిపై దర్యాప్తు జరుగుతోందని వెల్లడించింది. జూన్ 12న అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో దాదాపు 271 మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన దేశపౌరులు పూర్తిగా మరువకముందే మరోసారి ఎయిర్ ఇండియా విమానంలో ప్రమాదం జరగడం ప్రయాణికుల్లో భయాందోళన రేకెత్తిస్తోంది. మొత్తానికి ఈ ఘటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు- చేసుకోకపోవడంతో ప్రయాణికులు, అధికారులు, ఎయిర్ ఇండియా ఎయిర్ లైన్స్ ఊపిరి పీల్చుకున్నారు.

# ఐటీ మినహాయింపులో కాంగ్రెస్‌కు చుక్కెదురు

## 199 కోట్లకు పన్ను చెల్లించాలని ట్రిబ్యునల్ ఆదేశం

**న్యూఢిల్లీ :** పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన విజ్ఞప్తిని ఆదాయపన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. రూ.199 కోట్ల విరాళాలపై ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేయడం ఉల్లంఘన కిందకే వస్తుందని, చట్టప్రకారం మొత్తం ఆదాయానికి పన్ను చెల్లించాలని స్పష్టం చేసింది. 2017-18 సంవత్సరానికి సంబంధించి ఆదాయపన్ను రిటర్న్‌ల గడువు తేదీ డిసెంబర్ 31, 2018లో ముగియగా.. నిర్ణీత గడువులో రిటర్నులు దాఖలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైంది. 2019 ఫిబ్రవరి 2న వాటిని దాఖలు చేసింది. రూ.199 కోట్ల విరాళంలో రూపంలో వచ్చాయని చూపుతూ పన్ను మినహాయింపు కోరింది. అయితే, దీనిని 2019లో పరిశీలించిన ఐటీ-అధికారులు.. దాతల నుంచి ఎక్కువ మొత్తంలో విరాళాలు స్వీకరించినట్లు- కనుగొన్నారు. ఒక్కొకరి నుంచి గరిష్ఠంగా రూ.2వేల వరకు మాత్రమే విరాళం ఇచ్చే ఆస్కారం ఉండగా.. 14.49లక్షలను నగదు రూపంలో తీసుకున్నట్లు- గుర్తించారు. పన్ను మినహాయింపు విజ్ఞప్తిని తోసిపుచ్చిన ఐటీశాఖ అధికారులు.. మొత్తానికి పన్ను చెల్లించాలంటూ నోటీసులు పంపించారు. ఈ నిర్ణయాన్ని కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (అప్పీల్స్) సమర్థించారు. అనంతరం ఇన్‌కమ్ టాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు వెళ్లినప్పటికీ తాజాగా అక్కడ కూడా చుక్కెదురైంది. దీంతోఆదాయపన్ను నోటీసుకులకు సంబంధించి కాంగ్రెస్ పార్టీకి మరోసారి చుక్కెదురయ్యింది.

# విడాకుల కేసులో ఆసక్తికర పరిణామం

## భర్త ఆదాయానికి మించి భరణం కోరడంపై సీజే అభ్యంతరం

**న్యూఢిల్లీ :** సుప్రీంకోర్టులో ఓ విడాకుల కేసులో భరణం చెల్లించే విషయంలో మంగళవారం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. విడాకుల నేపథ్యంలో భర్త నుంచి భరణాన్ని మహిళ కోరడంతో.. భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భర్త నుంచి విడాకులు తీసుకునే క్రమంలో తనకు ముంబైలో ఇల్లు, రూ. 12 కోట్ల నగదుతోపాటు బీఎండబ్ల్యూ కారు భరణంగా ఇప్పించాలంటూ తన పిటిషన్‌లో ఆమె కోరింది. ఈ పిటిషన్ సీజేఐ బీఆర్ గవాయి ముందుకు వచ్చింది. దీనిని ఆయన పరిశీలించి.. కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమెతో సీజేఐ బీఆర్ గవాయి మాట్లాడుతూ.. మీరు బాగా చదువుకున్నారు. ఎంబీఏ కూడా చేశారు. ఐటీ-ఉద్యోగం సైతం చేస్తున్నారని.. మీరు బెంగళూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో మీకు మంచి డిమాండ్ ఉందన్నారు. మీరు అక్కడ ఎందుకు ఉద్యోగం చేయకూడదంటూ ఆమెను సూటిగా ప్రశ్నించారు. మీరు కోరుతున్న ఇల్లు కల్పతరువులో ఉందన్నారు. అది కూడా బిల్డర్ చేతిలో ఉందని గుర్తు చేశారు. అదీకాక మీ వివాహమై కేవలం 18 నెలలు మాత్రమే అయిందన్నారు. ఆ క్రమంలో మీరు నెలకు కోటి రూపాయిల నగదు అడుగుతున్నట్లుగా ఉందని పేర్కొన్నారు. సీజేఐ వ్యాఖ్యలపై ఆ మహిళ స్పందిస్తూ.. విడాకులు కోరుతున్న తన భర్త బాగా ధనవంతుడని చెప్పింది. తనకు స్కిజోఫ్రెనియా ఉందని.. అందుకే విడాకులు ఇస్తున్నట్లు అతడు స్పష్టం చేశారన్నారు. అయితే తనకు స్కిజోఫ్రెనియా ఉన్నట్లు- కనిపిస్తుందా? అంటూ సీజేఐను ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించింది. ఇంతలో భర్త తరఫు న్యాయవాది మాధవి దివాన్ జోక్యం చేసుకున్నారు. ఆమె ఉద్యోగం చేస్తుందన్నారు. ఇలా ప్రతి దానిని డిమాండ్ చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. ఆ క్రమంలో సీజేఐ బీఆర్ గవాయి స్పందిస్తూ.. విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేసిన నీ భర్త ఆస్తి.. అతడి తండ్రిదని స్పష్టం చేశారు. ఇక ఆ యువతి అందుకు సమాధానమిస్తూ.. తన భర్త బ్యాంక్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూనే మరోవైపు రెండు వ్యాపారాలు చేస్తున్నారని చెప్పారు. తనకు కుమారుడు ఉన్నాడని.. అతడిని తనకు ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. కానీ తనకు స్కిజ్రోఫ్రెనియా ఉందన్నాడని తెలిపారు. అందుకే తన నుంచి విడాకులకు అతడు దరఖాస్తు చేశాడని వివరించారు. ఆ క్రమంలో తన కుమారుడిని తనకు ఇవ్వలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాను ఉద్యోగం సైతం చేశానని తెలిపారు. అయితే ఆ ఉద్యోగానికి తన భర్త బలవంతంగా రాజీనామా చేయించారని సీజేఐకి ఈ సందర్భంగా వివరించింది. మరోవైపు ఆమె భర్త పన్ను రిటర్న్‌లను కోర్టు పరిశీలించి.. అతడి ఆదాయం తక్కువగా ఉందని గుర్తించింది. ఆ క్రమంలో ఫ్లాట్ తీసుకుని మంచి ఉద్యోగాన్ని వెతుక్కోండంటూ ఆమెకు సూచించారు. అలా కాకుంటే.. రూ. 4 కోట్లు- భరణం తీసుకుని.. పుణె, హైదరాబాద్, బెంగళూరులో మంచి ఐటీ- ఉద్యోగాన్ని సంపాదించాలన్నారు. మీరు బాగా చదువుకుని కూడా.. బతుకు తెరువు కోసం ఇలా అడగడం భావ్యం కాదని భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయి అభిప్రాయపడ్డారు. అనంతరం ఈ కేసులో తీర్పును ఆయన రిజర్వు చేశారు.

# రాష్ట్రపతి ముర్ముతో డిప్యూటీ చైర్మన్ హరివంశ్ భేటీ

## మర్యాదపూర్వక భేటీ అంటూ ప్రకటన విడుదల



**న్యూఢిల్లీ,జులై 22 :** రాజ్యసభ డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. సోమవారం సాయంత్రం జగదీప్ ధన్‌ఖర్ ఉప రాష్ట్రపతిగా రాజీనామా చేయగా మంగళశార్ రాష్ట్రపతి దానిని ఆమోదించారు. ఈ నేపథ్యంలో హరివంశ్ రాష్ట్రపతిని కలువడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి భవన్ 'ఎక్స్' పోస్ట్‌లో భేటీకి సంబంధించిన చిత్రాన్ని షేర్ చేసింది. రాజ్యసభ డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసినట్లు- తెలిపింది. జగదీప్ ధన్‌ఖర్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే పదవికి రాజీనామా చేసి అందరికీ షాక్ ఇచ్చారు. మంగళవారం రాజ్యసభలో ఉదయం హరివంశ్ సభకు అధ్యక్షత వహించారు. అయితే, విపక్షాల ఆందోళనలతో ప్రారంభమైన కొద్దిసేపటికే రాజ్యసభ కార్యకలాపాలు బుధవారానికి వాయిదాపడ్డాయి. ఉపరాష్ట్రపతి రాజీనామా కారణంగా రాజ్యసభ చైర్మన్ పదవి సైతం ఆటోమేటిక్‌గా ఖాళీ అయ్యింది. ఉపరాష్ట్రపతి ఎగువ సభకు ఎక్స్-అఫిషియో చైర్మన్. ఈ పరిస్థితుల్లో ఆయన రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం తెలుపడంతో వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభ కార్యకలాపాలు మొత్తం డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ చూసుకోనున్నారు. పార్లమెంట్ సమావేశాల తొలిరోజున జగదీప్ ధన్‌ఖర్ చురుగ్గానే కనిపించారు. ఉదయం సభలో సానుకూలంగా చర్చలు జరపాలని ఆయన సభ్యులకు సూచించారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మాన నోటీసును అంగీకరించిన ఆయన.. పక్రియను వివరించారు. జస్టిస్ శేఖర్ యాదవ్‌పై సమర్పించిన అభిశంసన నోటీసులో ఒక ఎంపీ డబుల్ సంతకంపై విచారణను చేయనున్నట్లు- తెలిపారు. అయితే, ఆరోగ్య కారణాలు పేర్కొంటు- ఆయన తక్షణం అమలులోకి వచ్చేలా ఆయన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపిన రాజీనామా లేఖలో వైద్యుల సూచన మేరకు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఇచ్చేందుకు రాజీనామా చేస్తున్నట్లు- ఆయన వెల్లడించారు.ఆయన మార్చిలో ఎయిమ్స్‌లో చేరారు. ఆ తర్వాత వైద్యులు ఆయనను ఢిల్లీ వెలుపలకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. జూన్‌లో ఉత్తరాఖండ్‌లోని కుమావున్ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన వేదికపైనే స్పృహ కోల్పోయారు. ఆ రోజు వేడి పరిస్థితులు ఉన్నట్లుగా అధికారులు తెలిపారు. ఈ నెల ప్రారంభంలో ఆయన కేరళలో పర్యటించారు. ఈ సమయంలో ఆరోగ్యం క్షీణించగా.. భార్య ఆయనకు అండగా ఉన్నారు. జులై 17న ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో స్వల్పంగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయన భార్య మంచినీళ్లు తీసుకువచ్చి ఇవ్వగా పరిస్థితి మెరుగైంది. ఈ క్రమంలోనే ఆయన ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వైద్యుల సూచనల మేరకు కీలక బాధ్యతల నుంచి తప్పుకున్నట్లు- తెలుస్తున్నది.

# బిల్లుల ఆమోదంలో రాష్ట్రపతికి నిర్దిష్ట గడువు విధింపు

## సుప్రీం ధర్మాసనం విచారణ...కేంద్రానికి నోటీసులు

**న్యూఢిల్లీ,జులై 22 :** శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించాలంటూ కోర్టులు వారిని నిర్దేశిరచవచ్చా అనే అంశంపై మంగళవారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. దీనిపై అభిప్రాయాలు తెలియజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ విచారణను చేపట్టింది. వచ్చే మంగళవారం నాటికి దీనిపై స్పందన తెలియ జేయాలని ఆదేశించింది. ఇది ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయం మాత్రమే కాదని, మొత్తం దేశానికి సంబంధించిన విషయమని గమనించాలని ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. శాసనసభలు ఆమోదించిన బిల్లులపై ఆయా రాష్ట్రాల గవర్నర్లు, రాష్ట్రపతి ఒక కాల వ్యవధిలోగా చర్యలు తీసుకోవాలని గత ఏప్రిల్‌లో సుప్రీం కోర్టు పేర్కొంది. దీనిపై స్పందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తనకు రాజ్యాంగం లోని 143(1) అధికరణం ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొన్ని 14 కీలక ప్రశ్నలను అత్యున్నత న్యాయస్థానం ముందుంచారు. ప్రజా ప్రయోజనంతో ముడిపడి ఉన్న చట్టపరమైన అంశాలపై రాష్ట్రపతి సుప్రీం కోర్టు అభిప్రాయం తెలుసుకునేందుకు ఆ కోర్టు ముందు తన ప్రశ్నను ఉంచవచ్చని సుప్రీం కోర్టు దానిపై విచారణ జరిపి తన అభిప్రాయాన్ని రాష్ట్రపతికి తెలియజేయవచ్చని 143(1) అధికరణం తెలియజేస్తోంది.

# వాట్సాప్ ఎమోజీపై ఆగ్రహం

## వ్యక్తి దారుణ హత్య

**సూర్యాపేట,జులై 22 :** జిల్లా కేంద్రంలో దారుణం చోటుచేసుకుంది. వాట్సాప్‌లో ఎమోజీ పెట్టినందుకు వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. వివరాల్లోకి వెళ్తే.. వచ్చే నెల ఆగస్టు 3న జిల్లాలో పద్మశాలి కులసంఘం ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో శ్రీరాముల రాములు, ఎలగందుల సుదర్శన్ అనే వ్యక్తుల మధ్య పోటీ- జరుగనుంది. ఈ ఎన్నికల నేపథ్యంలోనే గత అధ్యక్షుడు అప్పం శ్రీనివాస్‌కు వ్యతిరేకంగా శ్రీరాముల రాములు వాట్సాప్‌లో పోస్టులు పెట్టారు. అయితే, అప్పం శ్రీనివాస్‌కు మద్దతుగా మానుపూరి కృపాకర్ అనే వ్యక్తి ఎమోజీతో ఆ పోస్టుకు రి÷-లపై ఇచ్చారు. దీంతో మానుపూరి కృపాకర్‌పై శ్రీరాముల రాములు వర్గం దాడి చేసింది. ఈ దాడిలో మానుపూరి కృపాకర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. మానుపూరి కృపాకర్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రెండు వర్గాల మధ్య ఏలాంటి ఘర్షణ జరగకుండా పోలీసులు హై అలర్ట్ అయ్యారు.

# బీహార్ ఎన్నికల జాబితాలో 51 లక్షల పేర్లు తొలగింపు

## ఎన్నికల సంఘం ప్రకటన విడుదల

**పాట్నా,జులై 22 :** బిహార్ ఎన్నికల జాబితా నుంచి 51 లక్షల పేర్లు తొలగించినట్టు ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు ప్రకటించింది. ఓటర్లు మరణించడం, వలస వెళ్లడం ఇందుకు కారణాలుగా తెలిపింది. ముసాయిదా ఎన్నికల జాబితాలో అర్హులైన ఓటర్లను చేరుస్తామని హామీ ఇచ్చింది. ఆగస్టు 1న జాబితాను అధికారికంగా ప్రకటిస్తామని ఒక ప్రకటనలో తెలిపింది.ఈ మేరకు ఎన్నికల కమిషన్ ఒక నోట్ విడుదల చేసింది. ఇంతవరకూ నిర్వహించిన బిహార్ స్పెషల్ ఇన్టెన్సివ్ రివిజన్




(ఎస్ఐఆర్)లో 18 లక్షల మంది ఓటర్లు చనిపోయినట్టు- తమ దృష్టికి రాగా, 26 లక్షల మంది వివిధ నియోజకవర్గాలకు షిఫ్ట్ అయ్యారని, రెండుచోట్ల పేర్లు నమోదు చేసుకున్న వారు 7 లక్షల మంది ఉన్నారని వివరించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజ్యాంగ బాధ్యతగా ఎస్ఐఆర్‌ను నిర్వహిస్తున్నామని ఈసీ తెలింది. ఎస్ఐఆర్‌పై ఈసీ తీసుకున్న నిర్ణయం ప్రస్తుతం కోర్టు పరిశీలనలో ఉండగా, తాము చేపట్టిన పక్రియ చట్టబద్ధమని, రాజ్యాంగంలోని 324వ నిబంధనకు లోబడి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఎన్నికల కమిషన్ చెబుతోంది.

# టెస్టు క్రికెట్ చరిత్రలో సంచలనం

**సంచలన మార్పులకు సిద్ధమైన ఐసీసీ**

**12 జట్లతో రెండు గ్రూపులుగా విభజించి టెస్టులు**

**డబ్ల్యూటీసీ 2027- 29 నుంచి అమలయ్యే అవకాశం**

**ఈ ఏడాది చివరకల్లా పూర్తి స్థాయి నిర్ణయం**



టెస్టు క్రికెట్ చరిత్రలో ఐసీసీ సంచలన మార్పులకు సిద్ధమైంది. 12 జట్లతో రెండు గ్రూపులుగా విభజించి టెస్టులు నిర్వహించాలని యోచిస్తోంది. జై షా నేతృత్వంలో సింగపూర్ వేదికగా జరిగిన సమావేశంలో ఐసీసీ టెస్టు క్రికెట్‌పై దృష్టి పెట్టింది. సంజోగ్ గుప్తా నేతృత్వంలోని వర్కింగ్ గ్రూప్ ఈ ఏడాది చివరినాటికి సిఫార్సులు చేయనుంది. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ జట్లు డివిజన్-1లో ఉండే అవకాశం ఉంది. రాబోయే మూడు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) 133 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలోనే అత్యంత విప్లవాత్మక మార్పు దిశగా అడుగులు వేస్తోంది. టెస్టు క్రికెట్‌ను రెండు గ్రూపులుగా విభజించేందుకు ఒక వర్కింగ్ గ్రూప్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఐసీసీ ఛైర్మన్ జై షా , సీఈఓ సంజోగ్ గుప్తా నేతృత్వంలో జరిగిన తొలి వార్షిక సర్వసభ్య సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. ఎనిమిది మంది సభ్యులతో కూడిన వర్కింగ్ గ్రూప్ ఈ ఏడాది చివరి నాటికి ఐసీసీకి సిఫార్సులు సమర్పించనుంది. మొత్తం 12 జట్లను రెండు గ్రూపులుగా విభజించనున్నారు. అందులో ఒకదాంట్లో ఆరు, మరోదాంట్లో ఆరు లెక్కన రెండు డివిజన్లుగా విభజించి టెస్టు క్రికెట్ ఆడించనున్నారు. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ)లో ప్రస్తుతం తొమ్మిది జట్లు మాత్రమే పాల్గొంటున్నాయి. డబ్ల్యూటీసీ 2027-29 సైకిల్ నుంచి రెండు గ్రూపులు ఆడనున్నాయి. ఐపీఎల్ బ్రాడ్‌కాస్టర్ జియోస్టార్ నుంచి ఇటీవల ఐసీసీకి వచ్చిన సంజోగ్ గుప్తా ఈ వర్కింగ్ గ్రూప్‌కు ఛైర్మన్‌గా వ్యవహరించనున్నాడు. ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు సీఈఓ రిచర్డ్ గోల్డ్, ఆస్ట్రేలియా క్రికెట్ సీఈఓ టాడ్ గ్రీన్‌బర్గ్ కూడా ఈ కమిటీలో సభ్యులుగా ఉండటం విశేషం. ఈ రెండు డివిజన్ల విషయం కూడా 2024 జనవరిలో మహిళల యాషెస్ సిరీస్ సమయంలో క్రికెట్ ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు మధ్య చర్చల్లో వచ్చిందే. ముఖ్యంగా ఆస్ట్రేలియా ఈ కొత్త ఫార్మెట్‌కు ఎక్కువ ఆసక్తి చూపుతోంది. భారత్, ఇంగ్లండ్ ఆస్ట్రేలియా జట్లతో మూడు సంవత్సరాలకు రెండు సార్లు ట్రై సిరీస్ ఆడించేలా కూడా ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ ప్రకారం భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌తో పాటు దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక జట్లు డివిజన్ -1లో ఉండే అవకాశం ఉంది. డివిజన్ -2లో పాకిస్తాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్‌తో పాటు ఐర్లాండ్, అఫ్ఘనిస్తాన్, జింబాబ్వే జట్లు డివిజన్ -2లో ఉండనున్నాయి. అయితే ఈ ప్రతిపాదన ముందుకు వెళ్లాలంటే 12 ఐసీసీ ఫుల్ మెంబర్స్‌లో 2/3వ వంతు మద్దతు కచ్చితంగా కావాలి. సింగపూర్ వేదికగా జరిగిన ఈ సమావేశంలో రాబోయే మూడు వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు ఇంగ్లండే ఆతిథ్యం ఇవ్వనున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. రానున్న డబ్ల్యూటీసీ ఫైనల్ భారత్‌లో నిర్వహించాలని కోరినప్పటికీ అది నెరవేరలేదు. ఈ సమావేశంలోనే టీ20 ఛాంపియన్స్ లీగ్/ వరల్డ్ క్లబ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌పై కూడా చర్చలు జరిగినా ఇంకా పూర్తి స్థాయిలో అధికారిక ప్రతిపాదన రాలేదు.



# గాయాలతో కీలక ప్లేయర్లు దూరం!

**ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్ లకు గాయాలు**

**ఫిట్ నెస్ సాధించని రిషబ్ పంత్**

**దారుణంగా విఫలమవుతున్న కరుణ్ నాయర్**

**భారత్ కనీసం డ్రా చేసుకోవడం కష్టమే!!**

**మాంచెస్టర్ లో నేటినుండి నాలుగో టెస్టు**



భారత్, ఇంగ్లాండ్ మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్ బుధవారం ప్రారంభం కానుంది. ఇప్పటివరకూ జరిగిన మూడు టెస్టుల్లో 2 ఆతిథ్య ఇంగ్లాండ్ నెగ్గగా, భారత్ ఒక మ్యాచ్ లో విజయం సాధించింది. ఇప్పుడు రెండు జట్లు మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో తలపడనున్నాయి. అయితే రికార్డులు భారత్ కు అంత సానుకూలంగా లేవు. భారత జట్టు ఇప్పటివరకూ మైదానంలో ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా నెగ్గలేదు. ఇటీవల రెండో టెస్టులోనే అదే మాట వినిపించింది. కానీ యువ ఆటగాళ్లతో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. నాలుగో టెస్టు జరగనున్న మాంచెస్టర్ లోనూ అదే సీన్ రిపీట్ చేయాలని టీమిండియా భావిస్తోంది. లేకపోతే నాలుగో టెస్ట్ ఓడితే భారత్ సిరీస్ చేజారిపోతుంది. ఓవైపు తర్వాత టెస్టులో విజయాల గురించి కంటే ఎవరు గాయపడ్డారు, ఎవరు అందుబాటులో ఉంటారు అనేది హాట్ టాపిక్గా మారింది. ఇప్పటికే గాయంతో ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్ ఈ టెస్టుకు అందుబాటులో ఉండరు. రిషబ్ పంత్ విషయానికొస్తే ఫిట్ నెస్ లేదు. భారత్ లో అరుదైన ఆటగాడిగా ఉన్న ట్రిపుల్ సెంచరీ వీరుడు కరుణ్ నాయర్ దారుణంగా విఫలమవుతున్నాడు. ఇలా ఆడితే జట్టు విజయాలు కాదు కదా, కనీసం డ్రా చేసుకోవడం కష్టమే.నాల్గవ టెస్ట్‌లో రిషబ్ పంత్ ఆడటం కష్టమని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అతడు ఫిట్ నెస్ సమస్యతో బాధ పడుతున్నాడు. ఒకవేళ మాంచెస్టర్ టెస్టులో పంత్ బరిలోకి దిగితే కేవలం బ్యాటర్‌గా ఆడనున్నాడు. ధ్రువ్ జురెల్ కీపింగ్ బాధ్యతలు తీసుకునే అవకాశం కూడా ఉంది. ప్రస్తుతం యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్ ఓపెనింగ్ చేస్తూ జట్టుకు మంచి స్కోర్లు అందిస్తున్నారు. ఆ తర్వాత నెం.3లో కొత్త కుర్రాడు సాయి సుదర్శన్‌కు అవకాశం దొరుకుతుంది. అయితే, రిషబ్ పంత్ ప్లేయింగ్ ఎలెవన్ లో కాకపోతే వీరిలో ఒకరికి జట్టులో చోటు దక్కుతుంది. మాంచెస్టర్ టెస్ట్‌లో శార్దూల్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్‌లలో ఎవరికి ఛాన్స్ అనేది ప్రశ్నగా మారింది. వాస్తవానికి, పిచ్ మీద గడ్డి ఉంది. అంటే ఇక్కడ ఫాస్ట్ బౌలర్లకు పిచ్ నుంచి సహకారం దొరుకుతుంది. కానీ సుందర్ మూడవ టెస్ట్‌లో బాగా రాణించాడు. దీనిని మనం విస్మరించలేము. కనుక సుందర్ ప్లేయింగ్ లెవన్ లో చోటు దక్కించుకుంటే శార్దూల్ కు మరోసారి నిరాశే.ఫస్ట్ క్లాస్ క్రికెట్లో ఓ మ్యాచ్ ఇన్నింగ్స్ లో 10కి 10 వికెట్లు తీసిన ఘనత అన్షుల్ కంబోజ్ సొంతం. ఇంగ్లాండ్ లో ఆటగాళ్ల గాయాలు, ప్రస్తుత పరిస్థితిని చూస్తే ఈ యువ ఫాస్ట్ బౌలర్‌కు అరంగేట్రం చేసే అవకాశం దొరుకుతుందని మాజీ క్రికెటర్లు సైతం భావిస్తున్నారు. ఆకాష్ దీప్ మ్యాచ్ ఫిట్‌గా లేకపోతేనే కంబోజ్ ప్లేయింగ్ లెవన్ లో భాగమవుతాడు. ఆకాష్‌దీప్ పూర్తిగా ఫిట్‌గా ఉంటే, అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం వాయిదా పడుతుంది.

# భారత్ మమ్మల్ని చూసి భయపడుతోంది

## హ్యారీ బ్రూక్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు



భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్ బుధవారం ప్రారంభం కానుంది. ఈ టెస్ట్ సిరీస్‌లో ఇంగ్లాండ్ జట్టు 2-1 ఆధిక్యంలో ఉంది. అయితే ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఎప్పటిలాగే భారత ఆటగాళ్లను రెచ్చగొట్టే విధంగా టెస్ట్ మ్యాచ్‌లు ప్రారంభం కావడానికి ముందే మాట్లాడటం భారత అభిమానులను ఆగ్రహానికి గురిచేసింది. ఇంగ్లాండ్ జట్టులో దూకుడుగా ఆడే ఆటగాడిగా పేరున్న హ్యారీ బ్రూక్.. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'ఇండియా మమ్మల్ని చూసి భయపడుతుంది' అని అన్నాడు. నాలుగో టెస్ట్‌కు ముందు ఈ వ్యాఖ్యలు భారత్ అభిమానుల్లో ఆగ్రహాన్ని రేపుతున్నాయి.ఈ విషయంపై హ్యారీ బ్రూక్ మాట్లాడుతూ.. "ఇకపై మేము మంచి పిల్లల్లా మైదానంలో ప్రవర్తించం. క్రికెట్ గౌరవాన్ని కాపాడాలని మేము ప్రయత్నించాం. కానీ భారత ఆటగాళ్లు మా జట్టు ఆటగాళ్లను టార్గెట్ చేసి దాడి చేశారు. దాన్ని మేము డ్రెస్సింగ్ రూమ్ నుంచి చూశాం. దీని తర్వాత మరుసటి రోజు మేము ఏమి చేయాలో నిర్ణయించుకున్నాం. చివరి ఇన్నింగ్స్‌లో భారత్ వైపు దూసుకుపోవాలని నిర్ణయించుకున్నాం. మా ప్రవర్తన కారణంగా భారత జట్టు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంది. అది తక్కువ స్కోరైనప్పటికీ, పిచ్ బ్యాటింగ్ చేయడానికి కష్టంగా ఉంది. దీని వల్ల భారత ఆటగాళ్లు నిలబడలేక తమ వికెట్లు కోల్పోయారు. దీని ద్వారా మేము గెలిచాం. ఈ సిరీస్‌లో మేము ఆడే అన్ని మ్యాచ్‌లు చివరి రోజు, చివరి గంట వరకు వెళ్తున్నాయి. చాలా మంది మమ్మల్ని ఈ సిరీస్ చాలా అద్భుతంగా ఉందని అభినందిస్తున్నారు." అని హ్యారీ బ్రూక్ పేర్కొన్నారు. "నాతో మాట్లాడిన చాలా మంది వారు చూసిన వాటిలో లార్డ్స్ మ్యాచ్ అత్యుత్తమమైనది అని చెప్పారు. కాబట్టి మిగిలిన రెండు టెస్ట్ మ్యాచ్‌ల కోసం మేము చాలా ఎదురుచూస్తున్నాం. క్రికెట్‌లో ఎప్పుడూ మైదానంలో 11 మంది ఆటగాళ్లకు, ఇద్దరు ఆటగాళ్లకు మధ్యే పోరాటం. ఇలాగే క్రికెట్ పెరిగింది. రెండో టెస్ట్ మ్యాచ్‌లో ఇండియా మాకు చాలా పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించింది. దీనికి కారణం మమ్మల్ని చూసి వారు భయపడటమే. మేము చాలా పెద్ద లక్ష్యాన్ని చేరుకోగలమని వారు భావించారు. ఇది మాకు అనుకూలంగా మారింది. దీని ద్వారా మా ఆత్మవిశ్వాసం పెరిగింది" అని హ్యారీ బ్రూక్ చెప్పాడు.



# మాంచెస్టర్‌లో టెస్ట్‌లో బుమ్రా ఆడతాడా?

బుధవారం భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య నాలుగో టెస్ట్ ప్రారంభం కానుంది. అయితే కీలక ఆటగాళ్లు గాయపడటంతో టీమిండియా తుది జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బుమ్రా ఆడతాడా లేదా? ఆకాశ్ దీప్ గాయం నుంచి కోలుకున్నాడా? తుది జట్టు ఎలా ఉండబోతుంది? అనే ప్రశ్నలు అభిమానులకు తలెత్తుతున్నాయి. అయితే మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు మాట్లాడిన భారత పేసర్ మహమ్మద్ సిరాజ్ .. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాడు. ఈ టెస్టులో బుమ్రా ఆడతాడా లేదా అన్న ప్రశ్నపై అటు టీమ్ మేనేజ్‌మెంట్ గానీ, కెప్టెన్, కోచ్ ఎవరూ స్పందించలేదు. కానీ మీడియాతో మాట్లాడుతూ సిరాజ్ తనకు తెలియకుండానే అప్‌డేట్ ఇచ్చేశాడు. బుమ్రా మాంచెస్టర్ టెస్టులో తప్పకుండా ఆడతాడని చెప్పుకొచ్చాడు. ఈ విషయంలో ఎలాంటి అనుమానం అవసరం లేదని స్పష్టం చేశాడు. ఇదే సమయంలో గాయపడ్డ ఆకాశ్ దీప్ పూర్తిగా కోలుకున్నాడా? లేదా అన్న ప్రశ్నకు సైతం సిరాజ్ బదులిచ్చాడు. అతడు ఇప్పుడిప్పుడే మళ్లీ బౌలింగ్ చేస్తున్నాడని.. ఫిజియోలు పరీక్షించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పాడు. పిచ్, జట్టు అవసరాల దృష్ట్యా మాంచెస్టర్ టెస్ట్‌కు తుది జట్టు ఎంపిక ఉంటుందని సిరాజ్ అన్నాడు. కాగా నితీశ్ కుమార్ రెడ్డి గాయంతో దూరం కాగా.. అతడి ప్లేసులో శార్దూల్ ఠాకూర్ తుది జట్టులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఆకాశ్ దీప్ ప్లేసులో అన్షుల్ కాంబోజ్‌ను ప్లేయింగ్ లెవెన్‌లోకి తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. కరుణ్, సాయి సుదర్శన్‌లలో ఒకరు తుది జట్టులో ఉండనున్నారు. జులై 23న మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది.

# తుది జట్టులోకి లియామ్ డాసన్

ఇంగ్లండ్, భారత్ జట్ల మధ్య ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా నాల్గో టెస్టు ఈనెల 23న (బుధవారం) మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో ప్రారంభం కానుంది. ఇప్పటికే సిరీస్‌లో 2-1 ఆధిక్యంలో ఉన్న ఇంగ్లండ్, ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్‌ను సంపాదించుకోవాలని ఆశిస్తోంది. ఈ లక్ష్యంతోనే తన తుది జట్టులో కీలక మార్పులు చేసింది. గత మ్యాచ్‌లో గాయపడిన స్పిన్నర్ షోయబ్ బషీర్ స్థానంలో లియామ్ డాసన్‌ను ఎంపిక చేసింది. ఎనిమిదేళ్ల విరామం అనంతరం డాసన్ టెస్టు జట్టులోకి రీ ఎంట్రీ ఇవ్వడం గమనార్హం. అతను చివరిసారిగా 2017లో నాటింగ్‌హామ్ వేదికగా దక్షిణాఫ్రికాతో టెస్టు ఆడగా, 2016లో భారత్‌కి వ్యతిరేకంగా చెన్నైలో తన టెస్టు అరంగేట్రం చేశాడు.ఇప్పటి వరకు మొత్తం మూడు టెస్టులు ఆడిన డాసన్, 7 వికెట్లు తీశాడు. బ్యాటింగ్ లో 66 పరుగులు చేశాడు. గత కొన్నేళ్లుగా టీ20 లీగ్‌ల్లో రాణిస్తున్న అతడు, ఇప్పుడు టెస్టు వేదికపై భారత్ బ్యాటర్లను ఎంతవరకు బెంబేలెత్తిస్తాడో చూడాలి.

**ఇక ఫోర్త్ టెస్టు కోసం ఇంగ్లండ్ ప్రకటించిన తుది జట్టు:**

జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జేమీ స్మిత్ (వికెట్ కీపర్), లియమ్ డాసన్, క్రిస్ వోక్స్, బ్రైడాన్ కార్సే, జోఫ్రా ఆర్చర్.





# ఎన్టీఆర్ కోసం కథం సిద్ధం చేస్తున్న బాబీ

టాలీవుడ్ యంగ్ దర్శకుడు బాబీ బ్యాక్ టు బ్యాక్ హిట్స్‌తో స్టార్ దర్శకుడిగా మారుతున్నాడు. ఈ ఏడాది ఆరంభంలో నందమూరి బాలకృష్ణతో డాకు మహారాజ్ ను డైరెక్ట్ చేసిన బాబీ సూపర్ హిట్ అందుకున్నాడు. ముఖ్యంగా బాబీ గత సినిమాల కంటే డాకు మహారాజ్ ను టెక్నికల్ గా, విజువల్ గా అద్భుతంగా తెరకెక్కించాడనే పేరు తెచుకున్నాడు. అటు చిరుకు వాల్తేర్ వీరయ్య, ఇటు బాలయ్యకు డాకు మహారాజ్ తో సీనియర్ హీరోలను బాబీ బాగా హ్యాండిల్ చేయగలడు అని నిరూపించాడు. డాకు మహారాజ్ వచ్చి దాదాపు ఆరు నెలలు దాటుతోంది. చిరుతో మరో సినిమా చేయబోతున్నాడు అని ఆ మధ్య టాక్ వినిపించింది. కానీ చిరు ఇతర సినిమాలతో బిజీగా ఉన్నాడు. అలాగే బాలయ్యతో కూడా మరో సినిమా చేయబోతున్నాడని కూడా టాక్ కూడా ఉంది. గోపీచంద్ మలినేనితో బాలయ్య చేయబోతున్న సినిమా తర్వాత బాబీ సినిమా ఉండే ఛాన్స్ ఉంది. అయితే ఇప్పుడు మరొక న్యూస్ టాలీవుడ్‌లో హల్ చల్ చేస్తోంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కోసం దర్శకుడు ఓ కథ రెడీ చేస్తున్నాడట. ఈ సినిమా పూర్తిగా అవుట్ అండ్ అవుట్ హై యాక్షన్ గా ఉండబోతుందట. డాకు మహారాజ్ లోని యాక్షన్ ఎపిసోడ్స్ కు విశేషమైన ఆదరణ లభించింది. ఇప్పుడు అంతే స్థాయి హై యాక్షన్ తో పవర్ఫుల్ స్టోరీ రాస్తున్నాడట బాబీ. గతంలో వీరి కంబోలో వచ్చిన జై లవ కుశ సూపర్ హిట్ గా నిలిచింది. వరుస సినిమాలను లైన్ లో పెట్టిన బాబీతో సినిమాను ఎప్పుడు చేస్తాడనేది ఇప్పుడు చర్చ.



## 'ఉస్తాద్ భగత్ సింగ్' సెట్‌లో అడుగుపెట్టిన రాశి ఖన్నా.. మేకర్స్ ఆసక్తికర పోస్టు

హరీష్ శంకర్ దర్శకత్వంలో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా చేస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఈ మూవీలో పవన్ సరసన హీరోయిన్‌గా శ్రీలీల నటిస్తున్నారు. అయితే, ఈ యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్టైనర్ లో తాజాగా రాశీ ఖన్నా జాయిన్ అయినట్లు మేకర్స్ ధ్రువీకరించారు. మైత్రీ మూవీ మేకర్స్ సోషల్ మీడియాలో ఆమె షూటింగ్‌లో జాయిన్ అయినట్లు ఒక పోస్టు పెట్టారు. ఇందులో ఆమె 'శ్లోక' అనే పాత్రలో నటిస్తున్నారని, ఆమెకు స్వాగతం అంటూ పోస్టు పెట్టారు. కథాంశానికి కొత్తదనాన్ని తెచ్చే బలమైన, కీలకమైన పాత్రగా మేకర్స్ పేర్కొన్నారు. ఈ మూవీలో రాశి ఖన్నా శ్లోక అనే పాత్రలో ఫోటోగ్రఫీ జర్నలిస్టుగా కనిపించబోతున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ నెలాఖరు వరకు ఈ షెడ్యూల్ కొనసాగుతుందని సమాచారం. హీరో పవన్ కల్యాణ్‌తో పాటు ప్రధాన తారాగణం అంతా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత పవన్-హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇతర కీలక పాత్రల్లో ప్రతిబన్, కెఎస్ రవికుమార్, రాంకీ, నవాబ్ షా, అవినాశ్ (కేజీఎఫ్ ఫేమ్), గౌతమి, నాగ మహేశ్ నటిస్తున్నారు.




## మహేష్ కొలంబో ట్రిప్ అందుకేనా

సూపర్ స్టార్ మహేష్ బాబుకు సంబంధించిన ఏ సమాచారమైనా ఇప్పుడు వెంటనే వైరల్ అవుతుంది. దానికి కారణం ఆయన దర్శకధీరుడు రాజమౌళితో సినిమా చేస్తుండటమే. ఆర్ఆర్ఆర్ తర్వాత రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబు తో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ఎంబీ29గా తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం ఫ్యాన్స్ ఎంతో ఎదురుచూస్తున్నప్పటికీ మేకర్స్ మాత్రం ఇప్పటివరకు ఈ సినిమా గురించి ఎలాంటి వివరాలను వెల్లడించింది లేదు. అయినప్పటికీ ఎస్ఎస్ఎంబీ29పై భారీ బజ్ నెలకొంది. ఇదిలా ఉంటే రీసెంట్ గా మహేష్ బాబు కొలంబో వెళ్లడం అందరినీ మరోసారి ఆలోచింపచేసింది. మహేష్ కొలంబో వెళ్లడం వెనుక కారణాలేంటని అందరూ ఆలోచిస్తుండగా దానికి సంబంధించి స్పష్టత తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం మహేష్ కొలంబో వెళ్లింది వెకేషన్ కోసమని, సినిమా కోసం కాదని తెలుస్తోంది. తన కూతురు సితార బర్త్ డే సందర్భంగా ఫ్యామిలీతో కలిసి మహేష్ హాలీడేకు వెళ్లారని సమాచారం. వెకేషన్ నుంచి తిరిగి రాగానే మహేష్ ఎస్ఎస్ఎంబీ29 షూటింగ్ లో పాల్గొననున్నారట. ఇప్పటికే మహేష్ ఈ సినిమా కోసం భారీ మేకోవర్ చేసిన విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఎస్-ఎస్ఎంబీ29 సినిమా ఆగస్ట్ నుంచి కీలక షెడ్యూల్ మొదలవుతుందని, చిత్ర యూనిట్, సినిమాలోని ప్రధాన తారాగణం మొత్తం దాని కోసం వెయిట్ చేస్తున్నారని, సినిమాలోని కీలక సన్నివేశాలను ఈ షెడ్యూల్ లో తెరకెక్కించనున్నారని తెలుస్తోంది. అందులో భాగంగానే ఈలోగా మహేష్ తన ఫ్యామిలీతో కలిసి శ్రీలంక టూర్ కు వెళ్లారు. ఎస్ఎస్ఎంబీ29 షూటింగ్ తిరిగి ఆగస్ట్ లో మొదలవనున్నందున ఆ షెడ్యూల్ కోసం ప్రియాంక చోప్రా కూడా తన డేట్స్ ను అడ్జస్ట్ చేసుకున్నారని తెలుస్తోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాను కెఎల్ నారాయణ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.



# హరి హర వీరమల్లు హీరోలు ఆ ఇద్దరే

## మనసు విప్పిన దర్శకుడు క్రిష్

ఇద్దరు లెజెండ్స్ వల్లే 'హరి హర వీరమల్లు' సాధ్యమైందని దర్శకుడు క్రిష్ జాగర్లమూడి అన్నార . ఈ పీరియాడికల్ యాక్షన్ చిత్రానికి మొదట క్రిష్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆయన స్థానంలో జ్యోతికృష్ణ దీన్ని పూర్తి చేశారు. తాజాగా దీనిపై క్రిష్ మౌనం వీడారు. మరో రెండు రోజుల్లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. ఇప్పుడు ఈ వీరమల్లు ప్రపంచంలోకి అడుగుపెడుతున్నాడు. నిశ్శబ్దంగా కాకుండా ఓ గొప్ప ఆశయంతో చరిత్రను ప్రజల ముందుకు తీసుకురానున్నాడు. ఈ చిత్రం ఇద్దరి లెజెండ్స్ వల్లే సాధ్యమైంది. వారు సినిమాల్లోనే కాదు.. నిజ జీవితంలోనూ ఎందరికో స్ఫూర్తి. వారిలో ఒకరు పవన్ కళ్యాణ్..మరొకరు నిర్మాత ఎఎం రత్నం అని అన్నారు. అసాధారణ శక్తికి రూపం వస్తే అది పవన్ అవుతుంది. ఆయన నిత్యం రగిలే అగ్నికణం. ఎందరికో ఆదర్శం. 'హరి హర వీరమల్లు'కు ప్రాణం పోసింది ఆయనే. ఆయన ఈ చిత్రానికి వెన్నెముక వంటి వారు. ఇక మరో వ్యక్తి నిర్మాత ఏఎం రత్నం.. భారతీయ సినీ రంగంలో తనకంటూ గొప్ప అనుభవాలను పోగేసుకున్న శిల్పి. ఎంతో విశ్వాసంతో దీన్ని నిర్మించారు. ఇలాంటి సామర్థం, పట్టుదల చాలా అరుదుగా ఉంటాయి. ఆయన అచంచలమైన నమ్మకం వల్లే ఇది సాధ్యమైంది. నాకెంతో ఉత్సాహాన్నిచ్చిన ప్రాజెక్టలలో ఈ సినిమా ఒకటి. ఎన్నో జ్ఞాపకాలను ఇచ్చింది. దర్శకుడిగా మాత్రమే కాకుండా.. ఈ సినిమా కథను రూపొందించడంలోనూ ఎన్నో విషయాలు తెలుసుకున్నాను అని క్రిష్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# కోపాన్ని వదిలేయమన్న రజనీ: మోహన్ బాబు



రజనీకాంత్ తనకు బెస్ట్ ఫ్రెండ్ అని నటుడు మోహన్‌బాబు చెప్పారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన రజనీకాంత్‌తో తనకున్న స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. ఐదు దశాబ్దాలకు పైగా తమ మధ్య అనుబంధం ఉందని తెలిపారు. రజనీకాంత్ గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషి. మా ఇద్దరి మధ్య 50 ఏళ్లకు పైగా అనుబంధం ఉంది. నేను అతడిని 'ఏయ్ బ్లడీ తలైవా' అని ముద్దుగా పిలుస్తాను. మా మధ్య అంత చనువు ఉంది. 50 ఏళ్ల క్రితం మా వద్ద ఏమీ లేనప్పుడు నటులుగా పరిచయం కాకముందు మద్రాసు ప్లాట్‌ఫామ్‌పై మొదటిసారి కలుసుకున్నాం. అప్పటినుంచి మా బంధం కొనసాగుతోంది. రోజులో కనీసం 3, 4 సార్లైనా మెసేజ్ చేసుకుంటాం. ఇటీవల కలిసినప్పుడు అతడు ఒకమాట చెప్పాడు. 'నాకు గతంలో ఎంత కోపం ఉండేదో నీకు తెలుసు. నేను తర్వాత కాలంలో దాన్ని వదిలేశాను. నువ్వెందుకు వదల్లేకపోతున్నావు. పుస్తకాలు చదవడం కాదు.. అందులోని సారాంశాన్ని అర్థం చేసుకొని కోపాన్ని వదిలెయ్' అని సలహా ఇచ్చాడు' అని మోహన్‌బాబు గుర్తుచేసుకున్నారు. రజనీ హైదరాబాద్ వచ్చిన ప్రతిసారీ మోహన్‌బాబుని కలుస్తుంటారు. ఈవిషయాన్ని సందర్భం వచ్చినప్పుడల్లా ఇద్దరూ వెల్లడిస్తూనే ఉంటారు.

# మేఘాలాయ ఘటన ఆధారంగా మూవీ

## ర్యూమర్లను ఖండించిన అమీర్ బృందం



సితారే జమీన్ పర్ విజయం తర్వాత బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన తదుపరి ప్రాజెక్ట్‌గా మేఘాలయ 'హనీమూన్ మర్డర్ కేసు' ను తీయ-ంబోతున్నట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. కొత్తగా పెళ్లయిన రాజా రఘువంశీ హత్యకు గురికావడం, అతని భార్య సోనమ్ ఈ కేసులో నిందితురాలిగా ఉండటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ సంఘటన ఆధారంగా ఆమిర్ ఖాన్ ఒక క్రైమ్ థ్రిల్లర్ నిర్మించేందుకు ఆసక్తిగా ఉన్నారని, కేసు వివరాలను నిశితంగా పరిశీలిస్తున్నారని వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలన్నీ అవాస్తవాలని ఆమిర్ ఖాన్ తన టీమ్ ద్వారా స్పష్టం చేశారు. మేఘాలయ హత్య కేసు ఆధారంగా తాను ఎటు-వంటి సినిమాను తెరకెక్కించడం లేదని ఆమిర్ తెలిపారు. మరోవైపు ఆమిర్ ఖాన్ ప్రస్తుతం తన నిర్మాణ సంస్థలో పలు ప్రాజెక్టలతో బిజీగా ఉన్నారు. ఇప్పటికే తన కొడుకుతో ఎక్‌దిన్ చిత్రాన్ని నిర్మిస్తున్న ఆయన తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో కలిసి ఒక సూపర్ హీరో సినిమా చేయనున్నారు. ఇది 2026 ద్వితీయార్థంలో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అలాగే 'మహాభారతం' అనే తన డ్రీమ్ ప్రాజెక్ట్‌పై కూడా పనిచేస్తున్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463